స్థాపితము 1926 రిజిస్టరు నెం. ఎ 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం,ఏ

సంపుటి: 14 సంచిక: 309 - :: హైద్రాబాద్ మంగళవారం 28-11-1961 :: - 4 పేజీలు 7 నయాపైసలు

101536

తుంగభద్ర హైలెవెల్ కెనాల్

రాయలసీమకు కరువుబాధ తీరుస్తుందని గవర్నర్ ప్రకటన

హైద్రాబాద్, నవం 27

తుంగభద్రా హైలెవెల్ కెనాల్ త్వరగా పూర్తి చేయబడినచో రాయలసీమకు కరువుబాధ తీరుతుందని రాష్ట్ర గవర్నర్ శ్రీనటరాజ్ అభిప్రాయపడ్డారు. నిన్న అనంతపూర్‌లో అనంతపూర్ జిల్లాపరిషత్తు జరిపిన సన్మానసభలో గవర్నర్ ప్రసంగిస్తూ కెనాలు నిర్మాణం 1963 వరకు పూర్తిఅవుతుందని తెలిపారు. పరిషత్తు అధ్యక్షులు శ్రీచిదంబర్ రెడ్డి గవర్నర్‌కు స్వాగతం చెప్పారు.

ప్రభుత్వానికి ఉన్నితన్ కమిటీ నివేదిక సమర్పణ

హైద్రాబాద్, నవంబర్ 27

వంశపారంపర్య హక్కులేకుండా గ్రామాధికారులకు వారి సిబ్బందికి ఎట్టి వేతనాలు ఇవ్వవచ్చునో సిఫార్సు చేయవలసిందని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఉన్నితన్ కమిటీ యీవేళ తన నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ఈ కమిటీలో 5 గురు సభ్యులున్నారు. అయితే ఉన్నితన్ కమిటీ నివేదికలోని సిఫార్సులేమిటో మాత్రం నేడు తెలియరాలేదు.

వ్యక్తి విమర్శలకు దిగజారకుండా ఆశయాలతో పోటీపడండి



(పై చిత్రం) పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఈనెల 22న కర్నూల్ జిల్లాలోని వర్దరాజ స్వామి ప్రాజెక్టుకు శంకుస్థాపనోత్సవం జరిపారు. ప్రాజెక్టు నిర్మాణ స్థలాన్ని కూడా చిత్రంలో చూడవచ్చు.

(ప్రక్క చిత్రం) కడప జిల్లా తొగురిపేట వద్ద చెయ్యార్ ప్రాజెక్టుకు కూడా శ్రీ అల్లూరి 24వ తేదీన శంకుస్థాపన జరిపారు. చిత్రంలో ప్రాజెక్టు స్థలం కూడా కానవచ్చు.

రాజకీయ పక్షాలకు ప్రధాని శ్రీ నెహ్రూ సలహా

ప్రపంచం ఏనాడో త్రోసిపారేసిన భావాల్ని పట్టుకొని స్వతంత్రపార్టీ ఊగులాడుతున్నదని వివరణ

చైనా గస్తీకేంద్రాలు ప్రమాదమైనవికావని ప్రకటన

న్యూఢిల్లీ, నవం 27

వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ విధానాలు, ఆశయాలు అధారంగా పోటీచేసి గెలవండి గాని వ్యక్తిగత విమర్శల స్థాయికి దిగజారవద్దని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ కాంగ్రెసు పార్టీవారికి హితవు చెప్పారు. స్వతంత్ర పార్టీకిగల దృక్పథం ఫాసిస్టు దృక్పథమనీ దాని విధానాలనే అనుసరిస్తే దేశం యిప్పటిలాగా ఒక దేశంగా కనిపించక ముక్కలుముక్కలై పోతుందనీ శ్రీ నెహ్రూ తెలిపారు.

ఏనాడో ప్రపంచం నిరసించి త్రోసిపారేసిన భావాలను పట్టుకొని యీనాడు స్వతంత్రపార్టీ ఊగలాడుతున్నదనీ దేశ సమస్యలపట్ల విదేశీ వ్యవహారాలపట్ల స్వతంత్రపార్టీ కావిస్తున్న ప్రకటనలను తెలివితేటలున్నవారెవరైనా ఆమోదించగలరా అని అనుమానంగాఉందనీ ప్రధాని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

1962 ఎన్నికల్లో కాంగ్రెసు బ్రహ్మాండమైన మెజార్టీతో గెలుస్తుందని శ్రీ నెహ్రూ తన విశ్వాసం ప్రకటించారు. ఎన్నికల్లో విజయం పొందడమే కాంగ్రెసువారి లక్ష్యం కారాదు. ప్రజలకు మన ఆర్థికాభివృద్ధి ప్రణాళికలు, మన విధానాలు ఆదరణీయపరచాలి. అని శ్రీ నెహ్రూ పెర్కొనారించారు.

ఈ ఎన్నికల ప్రచార వాతావరణంలో కాకతీయపథకాలు ఒకదాన్ని మరొకటి తూర్పార పట్టుకోడంమానితమ తమ విధానాల్ని ప్రజలకు నచ్చజెప్పడానికి శ్రద్ధవహించాలనీ ఎన్నికల రంగాన్ని మతతత్వం ఆక్రమించకుండా కాంగ్రెసువారు జాగ్రత్తపడాలనీ శ్రీ నెహ్రూ కోరారు.

చైనావారి కొత్త గస్తీ కేంద్రాల నిర్మాణాన్ని గుర్తించి ప్రస్తావించి అవి చైనావారి దురుద్దేశాల్ని సూచిస్తున్నాయనీ వాటివల్ల మనకు పెద్ద ప్రమాదమేమీ లేదనీ ఆందోళనపడ నవసరమేమీలేదనీ ఆ ప్రదేశాలు ప్రవేశానికి అనుకూలమైనవిగా లేనందున ఆ గస్తీ కేంద్రాలెప్పుడేర్పాటైందీ గట్టిగా చెప్పడం కష్టమనీ శ్రీ నెహ్రూ వివరించారు. నిజానికి చైనా ఇండియాలమధ్య ప్రత్యక్షంగా సాగుతున్న శత్రుచర్య లేమీలేవని భారత రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ వామింగ్టన్‌లో ప్రకటించగా దానిపై పలువురు వ్యాఖ్యానించడాన్ని పేర్కొని శ్రీ నెహ్రూ శ్రీ మీనన్ ప్రకటన సరైనదేనన్నారు.

తానూ కెన్నడీ సుహృద్భావపూర్వకంగా చర్చలు జరుపుకున్నామనీ తటస్థరాజ్యాల సమావేశాన్ని గురించి, అణ్వస్త్ర ప్రయోగాలపట్ల ఇండియా విధానాన్నిగురించి అమెరికాలోగల దురభిప్రాయాల్ని తొలగించాలనీ శ్రీ నెహ్రూ ప్రస్తావించారు. లావోస్, వీట్నాం సమస్యల్నికూడా ఆయన ప్రస్తావించారు.

అమెరికా పర్యటననుండి వచ్చిన పిమ్మట ప్రధాని నెహ్రూ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలో ప్రసంగించడం ఇదే తొలిసారి.

జెనీవా చర్చలకు ఫ్రాన్స్‌ను కూడా పిలవాలి

రష్యా నూతన ప్రతిపాదన

మాస్కో, నవం 27

జెనీవాలో రేపు తిరిగి ప్రారంభం కానున్న అణ్వస్త్ర నిషేధ చర్చలకు ఫ్రాన్సునుకూడా ఆహ్వానించాలని రష్యా నేడొక ప్రతిపాదనచేసింది.

ఈ ప్రతిపాదన రేపు చర్చలు ప్రారంభమైన వెంటనే రష్యా ప్రతినిధి వర్గంచే తేలడగలదని భావిస్తున్నారు.



ముఖ్యమంత్రి శ్రీ డి.సంజీవయ్య కర్నూలు జిల్లాలో గాజులదిన్నె ప్రాజెక్టుకు 22వ తేదీన శంకుస్థాపనజరిపి సభలో ప్రసంగించినప్పటి చిత్రం.

జాతివిచక్షణకు మూలం బ్రిటన్

దక్షిణాఫ్రికాలో నేటి పరిస్థితులకు దూషింపబడవలసింది బ్రిటన్ అని సర్ ఫ్రాన్సిస్ ఇబియం

న్యూఢిల్లీ, నవంబర్ 27

దక్షిణాఫ్రికాలో యీనాటికీ జాతివిచక్షణ విధానము ప్రభుత్వ విధానముగా కొనసాగుతున్నదంటే కారణం బ్రిటన్, జాతివిచక్షణ విధానపు దుష్ఫలితాలకై దూషింపబడవలసినది బ్రిటన్ అని నైజీరియా తూర్పు రాష్ట్రం గవర్నర్ సర్ ఫ్రాన్సిస్ ఇబియం నేడిక్కడ అన్నాడు.

నేడు ఇబియం విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ బ్రిటిష్ పార్లమెంటు కనుక 50 సంవత్సరాల క్రితం దక్షిణాఫ్రికా పార్లమెంటుకు ఆధికారాలు ఎన్నిక జాబితాలనిచ్చి కుండా ఉన్నట్లయితే దక్షిణాఫ్రికాలో యిప్పటి పరిస్థితి వేరుగా ఉండేదని పేర్కొన్నాడు.

ప్రపంచ క్రైస్తవ సంస్థల మండలి సమావేశానికి సర్ ఇబియం నైజీరియా ప్రతినిధివర్గ నాయకుడుగా వచ్చాడు. బ్రిటిష్ రాణి నైజీరియా పర్యటనవల్ల ఆయనరాక ఆలస్యమైంది.

గతవారము నైజీరియా అసెంబ్లీలో కూడా సర్ ఇబియం మాట్లాడుతూ దక్షిణాఫ్రికా జాతి విచక్షణ విధానాలు బ్రిటన్‌లో ప్రోత్సహించబడినవే నన్నాడు. ఆఫ్రికా ప్రజలు జీవితాలమీద విరక్తి పొందేట్లు చేసినవారు రొడీషియా ఫెడరల్ ప్రధాని సర్ రాయ్ వెలెన్‌స్కీ, దక్షిణ రొడీషియా ప్రధాని సర్ ఎడ్గార్ వైట్‌హెడ్‌లని కూడా సర్ ఫ్రాన్సిస్ విమర్శించాడు. ఘనాలో విచారణ లేకుండానే పలుసంవత్సరాలుశిక్షలనుభవిస్తున్న వారిని గురించి కూడా ఆయన ప్రస్తావించాడు.

గుంటూరు జిల్లాలో మరో 41 బస్సురూట్లు జాతీయం

వచ్చేనెల 1 నుంచి ఆర్.టి.సి. బస్సుల ఏర్పాటు

హైదరాబాదు, నవం 27

రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ వచ్చేనెల 1 వ తేదీనుంచి గుంటూరు జిల్లాలో మరో 41 బస్సు రూట్లను కొత్తగా స్వాధీనము చేసుకొని ఆర్.టి.సి.బస్సు సర్వీసులను యేర్పాటుచేస్తుంది.

ఆర్. టి. సి. సంస్థ గత ఆగస్టు సెప్టెంబరు మాసాలలో 87 బస్సు రూట్లను కైవసముచేసుకొని వాటిపై 141 స్వంత బస్సులను నడుపుతున్నది. డిసెంబరు 1 వ తేదీన జాతీయమయ్యే బస్సుమార్గాలు యివి:

గుంటూరు నుంచి ఒంగోలు; గుంటూరు-చిలకలూరిపేట; ఒంగోలు-నర్సరావుపేట; ఒంగోలు-అద్దంకి; తెనాలి-హనుమాన్ పాలెం- కొల్లిపర; తెనాలి-మూల్పూరు; తెనాలి-పెదపాలెం; తెనాలి-వల్లభాపురం; ఉప్పుగుండూరు-కొండెపి; ఒంగోలు-కొండెపి; చీమకుర్తి-కొత్తపట్నం; కందుకూరు-కొత్తపట్నం; రావినూతల-పొదిలి; నర్సరావుపేట - చీరాల; నర్సరావుపేట-చిలకలూరిపేట; బాపట్ల వయా కడవకుదురు-ఇంకొల్లు; బాపట్లవయా పరుచూరు ఇంకొల్లు; బాపట్ల-మంతెనవారిపాలెం; బాపట్ల-తెనాలి; గుంటూరు-పెదపాలెం; గుంటూరు-అనుదాపతి; గుంటూరు-పొన్నెకల్లు; గుంటూరు-తాడికొండ; గుంటూరు-పొందుగుల; గుంటూరు-అచ్చంపేట; గుంటూరు-మద్దిపాడు; గుంటూరు-కారెంపూడి; గుంటూరు-సత్తెనపల్లి; నర్సరావుపేట వయాగురజాల హిల్ కాలనీ; నర్సరావుపేట- వెల్దుర్తి మాచర్ల; నర్సరావుపేట- వెల్దుర్తి; మాచర్ల-హిల్ కాలనీ; మాచర్ల-నాగార్జునకొండ. నాగార్జునసాగర్; నర్సరావుపేట-పిట్టలవీడు. తూబాడు-కోటప్పకొండ; నర్సరావుపేట-ముప్పాళ; వినుకొండవయా దుర్గి-హిల్ కాలనీ; వినుకొండ-గురజాల; వినుకొండ వయా గురజాల-నాగార్జునకొండ; వినుకొండ-పొందుగుల; వినుకొండ వయాగురజాల హిల్ కాలనీ; కొత్తగా బస్సు సర్వీసులను నిర్వహించుటకయి ఆర్.టి.సి సంస్థ వినుకొండ, ఒంగోలు, మాచర్ల, బాపట్లప్రాంతాలలో 4బస్సు డిపోలను ప్రారంభిస్తుంది. గుంటూరు, రేపల్లె, తెనాలి, నర్సరావుపేట, చీరాల పట్టణాలలో ఆర్. టి. సి. బస్సుడిపోలు యిదివరకే యేర్పాటు చేయబడ్డాయి.

ప్రజల సౌకర్యార్థము బస్సు సర్వీసులకు సంబంధించిన టైంటేబిళ్ళు ముఖ్యమైన కూడళ్లందు అందరికీ అందుబాటులో వుంచబడ్డాయి. వచ్చేనెల 1 న స్వాధీనము చేసుకొనే యీ 41 బస్సురూట్లలో 164 కొత్త బస్సులను నడుపుటకు రోడ్డు రవాణాసంస్థ నిశ్చయించింది.

8న లోకసభా సమావేశం వాయిదా

న్యూఢిల్లీ, నవం 27

లోకసభ శీతాకాల సమావేశము డిసెంబర్ 8 వరకే జరుపబడి వాయిదా వేయబడుతుందని లోకసభాధ్యక్షులు శ్రీ అనంతశయనం అయ్యంగార్ నేడు ప్రకటించారు.

వాయిదా వేయాల్సిన సమయానికన్నా ఒక వారం ముందుగానే వాయిదా వేయాలని ప్రభుత్వం నిర్ణయించుటకు కారణం పనియేమంతగా లేకుండుటేనని ఆయన తెలిపారు. ప్రస్తుత సమావేశములో వివాదాస్పదమైన బిల్లులేవీ ప్రవేశపెట్టబడవని ఆయన వెల్లడించారు.

ఆంధ్ర కాంగ్రెస్ అభ్యర్థుల తుది జాబితా

రేపే ఢిల్లీనుండి ప్రకటింప బడనున్నట్లు వార్త

హైదరాబాద్, నవంబరు 27

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం కేంద్రఎన్నికల సంఘానికి సమర్పించిన కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా నవంబర్ 28, 29 తేదీలలోపరిశీలనకు రాగలదని ఇచటికి సమాచార మందింది.

కేంద్ర కాంగ్రెస్ ఎన్నికలసంఘం పరిశీలనానంతరం అభ్యర్థుల జాబితా నవంబరు 29 న ఢిల్లీనుండి విడుదల చేయబడుతుందట.

కాంగ్రెస్ అధిష్ఠానవర్గ సభ్యులతో కలిసేందుకై దాదాపు 200 మంది ఢిల్లీకి వెళ్ళారు. అట్టివారిలో మాజీ మంత్రులు డా॥ చెన్నారెడ్డి, శ్రీజె.వి. నరసింగరావు, శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి, శ్రీపళ్ళంరాజు (కాంగ్రెస్ అధ్యక్షులు) కూడా వున్నారు.

ప్రొ॥ హుమాయూన్ కబీర్, శ్రీ ఎమ్. వి. కృష్ణప్ప, ఎ.వి.థామస్ గత మూడు రోజులనుండి ఆంధ్ర అభ్యర్థుల జాబితాను పరిశీలిస్తున్నారని ఇచటికి సమాచార మందింది.

కాంగ్రెస్ మహిళాసభ్యులప్రతినిధి వర్గం తమకు అధికస్థానాలు కావాలని సబ్ కమిటీని కలిసికోరారని, మహిళా సభ్యుల ప్రతినిధివర్గం శ్రీసంజీవరెడ్డితో కలిసి తమకు న్యాయంచేకూర్చమని అభ్యర్థించిందని, అదేవిధంగా ఐ ఎన్. టి.యుసి. నాయకులు సబ్ కమిటీ సభ్యులను, కాంగ్రెస్ అధ్యక్షున్ని కలిసి తగు ప్రాతినిధ్యం కల్పించాల్సిందిగా అభ్యర్థించారని, వెనుకబడిన తరగతులు, మరియు ముస్లింల ప్రతినిధివర్గాలు కూడా సబ్ కమిటీఅభ్యర్థనల నందజేసినవని ఆసమాచారంలో వుంది.

ఇచటి కందిన వర్తమానంప్రకారం ఎ.పి.సి.సి సమర్పించినజాబితాలోగొప్ప మార్పులేవీజరుగవని తెలియుచున్నది.

ఈసందర్భమున యు.పి. గవర్నర్ డా॥బూర్గులరామకృష్ణారావు ఢిల్లీలో నుండుట గమనార్హం. ఆయన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డిని సబ్ కమిటీ సభ్యులను కలిశారట.

బి.డి.ఓ.లకు గెజిటెడ్ హోదా

హైద్రాబాద్, నవం 27

1961 డిసెంబరు 1వ తేదీ నుండి రాష్ట్రంలో ఉన్న బ్లాక్ డెవలప్‌మెంటు అధికారులను గెజిటెడ్ హోదాకు పెంచాలని ప్రభుత్వము ఆదేశించింది. ఆ ఉద్యోగంలో ఉన్నవారు గెజిటెడ్ వ్యక్తులు ఆతేదీనుండి గెజిటెడు ఉద్యోగులుగా పరిగణింపబడ్డారు.

హైద్రాబాద్‌లో విమాన దళకళాశాల ఏర్పాటు

న్యూఢిల్లీ, నవంబర్ 27

హైదరాబాదులో విమాన దళ కళాశాల నేర్పాటుచేయాలని వచ్చిన ప్రతిపాదన ఆమోదింపబడిందనీ కళాశాలస్థాపనకై పరిశీలన జరుగుచున్నదనీ నేడు లోకసభలో రక్షణమంత్రి వెల్లడించారు.

"హైదరాబాద్‌లో విమాన దళ కళాశాల నేర్పాటుచేయటవల్ల జోధ్‌పూర్ విమానదళ శిక్షణనంస్థ ప్రయోజనాలకు భంగం వాటిల్లదా?" అని శ్రీ హెచ్.సి. మాథూర్ అడిగిన ప్రశ్నకు శ్రీమీనన్ సమాధానము చెప్పనిరాకరించారు.

పోర్చుగల్ కాల్పులపై లోకసభలో ప్రశ్నలవర్షం

తగు సమయంలో ప్రభుత్వం చర్య తీసుకొంటుందని ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, నవం 27

భారతీయ స్టీమర్లు, మరియు దేశీలోట్లపై అంజదేవ్ దీవినుండి పోర్చుగీస్ వారు కాల్పులు జరుపకుండాఉండుటకు భారత ప్రభుత్వం సమర్థమైన చర్యల తీసుకొంటున్నదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలోచెప్పారు. ఐతే ప్రభుత్వం ఎట్టిచర్యలతీసుకోదలుస్తున్నదీ తాము ప్రస్తుత పరిస్థితిలో చెల్లడి చేయజాలమని అన్నారు.

అంజదేవ్ దీవి నుండి పోర్చుగీస్ వారు కాల్పులుజరుపడంవల్ల ఒకభారతీయజాలరి మరణించడంపై లోకసభలో ప్రతిపక్ష వర్గాలవారు పలు ప్రశ్నల కురిపించారు. దీనిపైప్రధాని నెహ్రూ తగాల్పుల సంఘటన తీవ్రమైనది, ఆక్షేపణీయమైనదిఅని అన్నారు.

ప్రజాసోషలిస్టు, కమ్యూనిస్టు, జనసంఘంసోషలిస్టుసభ్యులుపోర్చుగల్ పై తీవ్రమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

పోర్చుగల్ వారు కాల్పుల జరిపిన సంఘటనపై ఎస్.ఎ. గోరే తదితరులు వాయిదాతీర్మానాన్ని ప్రతిపాదించదలవగా దానిని చర్చకు అంగీకరించాలా లేదాఅను అంశంపై తీవ్రంగా వాగ్యుద్ధం జరిగింది. ప్రధానినెహ్రూ ప్రభుత్వం ఏచర్యతీసుకోవాలో ఆలోచించి తగుసమయంలో చర్య తీసుకుంటుందని అన్నారు అంజదేవ్ దీవిపై భారతీయ జాలరి బోట్లు దాడి చేయబోగా కాల్పులు చేసినటుల లివ్వన్ చేయబడుతున్న ప్రచారాన్ని కుదఅబద్ధమన్నారు. తర్వాత ఈవాయిదా తీర్మానం త్రోసివేయబడింది.

వైజాగ్ మున్సిపాలిటీ రద్దుకు సంజాయిషీ నోటీసు

హైద్రాబాద్, నవంబరు 27

మున్సిపల్ కౌన్సిల్ యితవరకు సరిగా పనిచేయలేదని, సమావేశాలు కూడా జరగలేదని పేర్కొంటూ కౌన్సిల్‌ను యెందుకు రద్దుచేయకూడదో సంజాయిషీ చెప్పవలసిందని వైజాగ్ మున్సిపాలిటీకి రాష్ట్రప్రభుత్వం సంజాయిషీ నోటీసు జారీచేసింది.

అయూబ్ ఖాన్ ప్రకటనకు నెహ్రూ జవాబు

న్యూఢిల్లీ, నవం 27

కాశ్మీర్ సమస్యను ఐక్యరాజ్యసమితికి నివేదించడానికి పాకిస్తాన్ నిర్ణయించుకున్నట్లు పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ "మనమూ వ్యవహారం నడుపుదాం" అన్నారు.

కాశ్మీర్ సమస్యను పరిష్కరించేందుకు ఆయన ప్రస్తావించిన యితర మార్గాల్ని గురించిన అంశంపై డిప్యూటీమంత్రిణి శ్రీ మతి లక్ష్మీ మీనన్ జవాబిస్తూ ఒకవేళ పాకిస్తాన్ దురాక్రమణకే సిద్ధపడితే తన్నితరిమేస్తామనీ కాశ్మీర్‌మీ ఏ సాకుతో దురాక్రమణ జరిగినా సహించేదిలేదనీ అన్నారు.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం

హైదరాబాద్

1962 జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు

స్టాల్స్ కొరకు దరఖాస్తుల ఆఖరి తేదీ: 30-11-61

నాగార్జున సాగర్ - నాగార్జున కొండలకు లగ్జరీ కోచ్

"మనోరమ" సర్వీసు

1961 డిసెంబర్ 3వ. తేదీ

ఆదివారము నుంచి ప్రారంభం

ఆదివారాల్లోనే ఈ సౌకర్యం ఉంటుంది

మధ్యాహ్న భోజనం, టీ తో సహా

కాసు పోసు ఛార్జి రూ. 14/-లు మాత్రమే

మీ సీటును వెంటనే రిజర్వు చేసుకోండి.

రిజర్వేషనుకు, ఇతర వివరాల కొరకు హైద్రాబాద్ రైలు స్టేషను సమీపంలోగల సమాచార, పౌర సంబంధముల శాఖలోని రాష్ట్ర యాత్రిక సమాచార కేంద్రంతో సంప్రదించండి.

ఫోన్: 5158 లేదా 5216.

త్వరలో ప్రారంభం

రామనారాయణ్ సన్స్ (ప్రై) లిమిటెడ్

నూలు వస్త్రములు, మేజోళ్ళకొరకు

ఫోనిక్స్ బ్రాడ్‌బరీడాన్ రిటెల్ షోరూమ్‌ను

9-18, మహాత్మాగాంధీరోడ్, (గాంధీవిగ్రహం ఎదుట)

సికింద్రాబాద్‌నందు

ప్రారంభించుచున్నట్లు తెలుపుటకు సంతసించుచున్నారు.

ఏజంట్: కె. కె. కార్పొరేషన్

149, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్. ఫోన్: 78727.

కొందుర్గు పంచాయతిసమితి

ద్వితీయ పంచాయత్ రాజ్ వార్షికోత్సవాలు

కొందుర్గ్, నవం 27

కొందుర్గు పంచాయతిసమితి "పంచాయత్ రాజ్" ద్వితీయ వార్షికోత్సవాన్ని జరుపుకుంది. ఈ సమితిలోని 35 గ్రామ పంచాయతీలు, ఈ ఉత్సవాన్ని ప్రభాత ఫేరీలతో ప్రారంభించి రాత్రి వినోద కార్యక్రమాలతో ముగించాయి. బ్లాకు సిబ్బందివివిధ గ్రామాలలో పర్యటించి, శ్రమదానం మరియు యితర నిర్మాణాత్మకమైన కార్యక్రమాలను ప్రజలతో పాల్గొన్నారు. ఈ సందర్భములో నాలుగు పాఠశాలా భవన నిర్మాణమునకు, 19 మంచినీటి బావుల త్రవ్వకానికి, 20 రోడ్లనిర్మాణానికి, యింకాయితరత్రా నిర్మాణాత్మకకార్యక్రమాలకు ప్రారంభోత్సవము చేయబడింది. వీటికొరకు ప్రభుత్వము, ప్రజల విరాళాలు కలిపి రు. 1,08,726 ల వ్యయము అంచనా వేయబడింది. బ్లాకులోని గ్రామాలు అన్ని గ్రామాలలో బహిరంగ సభలు, వినోద కార్యక్రమాలు జరుపబడ్డాయి. ప్రతి గ్రామ పంచాయతి ఈ సమయములో రు 25 లు ఖర్చు పెట్టింది.

బ్లాకు కేంద్రమైన "కొందుర్గు"లో ఒక మంచినీటి బావి త్రవ్వకానికి యిక్కడిగ్రామపంచాయతి సర్ పంచ్ గారైన శ్రీ విష్ణు పండిట్ ప్రారంభించారు. సాయంకాలమునకు బహిరంగ సభ యేర్పాటు చేయబడింది. అందులో పుర ప్రముఖులు, బ్లాకు అధికారులు ఈరోజు యొక్క ప్రాముఖ్యతనుగురించి మాట్లాడారు. ఇక్కడి మాధ్యమిక పాఠశాలవిద్యార్థి, విద్యార్థినులచే "కరుణామయి" నాటిక ప్రదర్శింపబడెను.

ప్రభుత్వోద్యోగులకు గృహవసతి

హెచ్చు మొత్తము అప్పులు

న్యూఢిల్లీ, నవంబర్ 27

ప్రభుత్వోద్యోగులు ఇళ్లు కట్టుకోడానికి అప్పుగా ఇచ్చే గరిష్ఠ మొత్తం రు. 25,000 నుంచి రు. 35,000 కు పెంచుతూ 1961 జూలైలో ప్రభుత్వం ఒక నిర్ణయము చేసినదని కేంద్ర నిర్మాణాలు, గృహాలు, సరఫరాలశాఖ ఉపమంత్రి శ్రీ అనిల్ కె. చందా ఈమధ్య లోకసభలో శ్రీయుతులు పి.జి. దేశ్, అర్జున్ సింగ్ బహదూరియా, డాక్టర్ రామసుభాగ్ సింగ్ ల ప్రశ్నకు ఇచ్చిన లిఖిత సమాధానంలో తెలియచేశారు. ఆయన తమ సమాధానములో ఇంకా ఇలా చెప్పారు:

"నెలకు రు. 200 వరకూ జీతము గల ప్రభుత్వోద్యోగులకు ఇళ్ళ అప్పుల క్రింద రు. 4800 మంజూరు చేయాలని భారత ప్రభుత్వము 1961 ఫిబ్రవరిలో నిర్ణయించారు. మామూలు నిబంధనల మేరకు ఇచ్చే 24 నెలల జీతము పైమొత్తంకంటెక్కువ 1956ఏప్రిల్ లో ఆ పథకాన్ని సవరించినప్పుడు 1931 అక్టోబర్ వరకూ 1711 మంది కేంద్ర ప్రభుత్వోద్యోగులకుగాను 28లోట్ల రూపాయల ఋణము మంజూరైనది. అప్పు మొత్తము హెచ్చించిన తరువాత 17 లక్షల రూపాయలు 160 మంది కేంద్ర ఉద్యోగులకు ఇవ్వడము జరిగింది.

...—

కేరళ కర్షక సంఘం సత్యాగ్రహం

త్రిచూర్, నవంబర్ 27

కమ్యూనిస్టుల ప్రాబల్యముతో నడచే కేరళ కర్షకసంఘం వాలంటీర్లు 101 మంది మాజీకమ్యూనిస్టు ప్రభుత్వములో మంత్రి అయిన పి. కె. చతన్ నాయకత్వములో నేటి ఉదయము కలక్టోరేటు ముందు పికెటింగ్ జరుపగా అరెస్టు చేయబడినారు.

హోమియోపాథిక్
సంపూర్ణ
రామాయణం
గేవాకలర్ లో (హిందీ)
నేటి రాత్రి
కృష్ణా
గుల్జార్ హౌజ్, హైదరాబాద్
ఆటలు 2-30, 6-30, 9-30.
మరియు
మోహన్ రామా
నిజామాబాద్ వరంగల్
(తెలుగు చిత్రం)
చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

ప్లవ సం॥ కార్తిక బ॥ షష్ఠి
రా 7-48 ఆశ్లేష తె 8-20
సా వ 5-46 మొ: 7-34 వరకు
శాలివాహన శకము: 7.9-1883)
28-11-1961 మంగళ వారము

"పొరి నర్థంబు నసర్థము
మరణము జీవితము
సుఖ సమాగమమును
దుస్తర దుఃఖ సంగమం
బును దొరకొను నే
నెపుడు సమతతోడన
నిలుతున్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

28 నవంబర్ 1961
మంగళ వారము

ఎన్నికలు-కొన్ని నియమాలు

—(o)—

ఇంగ్లండు, అమెరికాల వంటి కొన్ని దేశాల ప్రజాస్వామిక వ్యవస్థలతో పోల్చి చూచినపుడు మన భారతదేశములోని ప్రజాస్వామిక వ్యవస్థ శైశవ దశలోనే ఉన్నదని చెప్పవలెను. శైశవ దశలో ఉన్నప్పటికిని అమెరికా, ఇంగ్లండుల యందలి ప్రజాస్వామిక వ్యవస్థల కంటెను మన ప్రజాస్వామిక వ్యవస్థ పరిమాణమున యెంతో పెద్దది. దాదాపుగా ఇరువది కోట్లమంది ఓటుచేయు అర్హత కలిగినవారు మన దేశమున యిప్పుడు కలరని తెలియుచున్నది. ఇంతమంది ఓటర్లు కలిగిన ప్రజాస్వామిక వ్యవస్థ ప్రపంచమున మరియేదేశమునకూడా లేదని చెప్పవచ్చును. స్వాతంత్ర్యము దొరకినతరువాత రెండు మారులు దేశమంతటా జనరల్ ఎన్నికలు జరిగి ప్రజాస్వామికవ్యవస్థకు గట్టి పునాదులు యేర్పడినవి. ఇక మూడు నెలలలో మూడవ జనరల్ ఎన్నికలు జరుగ నున్నవి. మూడవ జనరల్ ఎన్నికల కొరకు ఎన్నికల కమిషన్ అధికారులు సర్వసన్నాహములను చేయుచున్నారు. వివిధ రాజకీయ పక్షములవారు అభ్యర్థుల నిర్ణయమును పూర్తి చేసి ఎన్నికల ప్రచారమును ప్రారంభించినారని కూడా చెప్పవచ్చును.

వచ్చే ఫిబ్రవరిలో జరుగనున్న మూడవ జనరల్ ఎన్నికలకొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అయిదున్నర కోట్ల రూపాయల ఖర్చును భరించవలసి యుంటుందని ఎన్నికల కమిషన్ అధికారుల అంచనా వలన తెలియుచున్నది. ఇక ఎన్నికలలో పోటీ చేయుచున్న వివిధ రాజకీయ పక్షాల అభ్యర్థులు యెంత డబ్బును వెచ్చించగలరో సులభముగా ఊహించలేము. ప్రజాస్వామిక వ్యవస్థలో పరిపాలన సాగించుట, ప్రజాస్వామిక ప్రభుత్వాలను యేర్పరచుట మిక్కిలి వ్యయ ప్రయాసలతో కూడిన పని యని చెప్పక తప్పదు. అయినప్పటికిని ప్రజాస్వామ్యము తప్ప గత్యంతరములేదు; ప్రత్యేకించి మన దేశ పరిస్థితులకు, మన సంస్కృతి, సంప్రదాయములకు ప్రజాస్వామిక విధానములతో తప్ప మరియే యితర విధానముతోను పొత్తు కుదురదు. నలుబదికోట్ల జనసంఖ్య కలిగిన మన దేశమున ప్రజాస్వామిక వ్యవస్థ యింత ఉన్నత ప్రమాణమున, సక్రమముగ, సమర్థవంతముగ నిర్వహించబడుచుండుటయెంతో గర్వకారణమైన విషయము. మన దేశములోనే మన ప్రజాస్వామిక వ్యవస్థను, ఎన్నికలనిజాయితీని సందేహించు వారు కొందరు లేకపోలేదు; ముఖ్యముగా ప్రతిపక్షాలవారు చేయుచున్న కొన్ని విమర్శలను యీ సందర్భమున గమనించినచో అవి యేమాత్రమును సహేతుకముగలేవనియు, ఆచరణ యోగ్యమైన సూచనలను ప్రతిపక్షాలవారు చేయుట లేదనియు స్పష్టము కాగలదు. వివిధ రాష్ట్రాలయందలి కాంగ్రెసు ప్రభుత్వాలు ఎన్నికలు జరుగునాటికి ఆరు నెలల ముందటనే రాజీనామా చేయవలెనని ప్రతిపక్షాలుకోరుచున్నవి. ప్రభుత్వములో యేపార్టీ ఉన్నప్పటికిని యిది ఆమోదయోగ్యమైన సూచనకాదు; ప్రాథమిక హక్కులకే యీ సూచన విఘాతము కలిగించుచున్నది. మన రాజ్యాంగ చట్టము ప్రకారము ఒకసారి ఎన్నికలలో గెలిచిన పార్టీ అసాధారణ సమయాలలో తప్ప అయిదు సంవత్సరముల పూర్తికాలము అధికారములో ఉండుటకువీలుకలదు. కాంగ్రెసు పార్టీతోసహా అన్ని రాజకీయ పక్షాలు రాబోయే ఎన్నికలలో కొన్ని నియమాలను యేకగ్రీవముగ పాటించుటకు అవకాశము కలదు. ఇటీవల జరిగిన జాతీయ సమైక్యతా సమావేశములో అన్ని రాజకీయ పక్షాలు మతదురహంకార శక్తులను ప్రతిఘటించుటకు, ప్రాంతీయ, భాషాదురభిమానములకు దూరముగా నుండుటకు, కుల, వర్గ వైషమ్యాలను రూపుమాపుటకు అంగీకరించి యున్నవి. ఇప్పుడు జరుగనున్న ఎన్నికలలో అన్ని రాజకీయపక్షాలు జాతీయ సమైక్యతా సమావేశములో అంగీకరించిన విషయాలను అమలులో పెట్టుటకు చిత్తశుద్ధితో ప్రయత్నములు జరుపవలసియున్నది. జాతీయ సమైక్యతా సమావేశ నిర్ణయాలను అమలు పరచుటను నైతికబాధ్యతగా అన్ని రాజకీయ పక్షాలు పరిగణించినచో మన ప్రజాస్వామిక వ్యవస్థయందు సుసంప్రదాయాలు నెలకొనగలవని ఆశించవచ్చును.

—...

లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ పెట్టుబడ్లు

కైవసంచేసుకొనే ఆలోచనలేదని ఆర్థికమంత్రి లోకసభలో వెల్లడి

న్యూఢిల్లీ, నవం 27

లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషనుకు చెందిన పెట్టుబడి మొత్తాలను కైవసం చేసుకోవాలని పార్లమెంటు అంచనాలసంఘం చేసిన సిఫార్సును కేంద్రప్రభుత్వం అంగీకరించే స్థితిలో లేదని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి నిన్న లోకసభలో వెల్లడించారు.

శ్రీ నౌషీర్ బరూచా అడిగిన ప్రశ్నకు శ్రీ దేశాయి జవాబుచెప్తూ ప్రభుత్వ అభిప్రాయాలను అంచనాల సంఘం పరిశీలించినతరువాత వాటిపై సభలో సభ్యులు చర్చించుటకు వీలు కల్పించబడుతుందన్నారు,

దానిపై ప్రభుత్వం ఈ అంశమును గురించి తుది నిర్ణయం తీసుకొన్నదా లేదా అని శ్రీ బరూచా అడిగారు.

నిర్ణయమనేదానికి తుదిఉంటుంది, కాని ప్రపంచంలో దేనికీ ముగింపు అన్నదిలేదు ప్రతిదీమార్పునకు అనువైఉంటుందని ఆర్థికమంత్రి శ్రీ బరూచాకు బదులు చెప్పారు.

ట్రక్కు బోల్తాపడి ఇద్దరి మృతి

రాజ్‌కోట్, నవం 27

జామ్నగర్‌కు సమీపంలో రోజీ రోడ్డుపై ఒక ట్రక్కుబోల్తాపడి ఇద్దరు చనిపోయారు. అదేదారికి గాయాలతగిలాయి గాయపడిన వారిలో నలుగురు స్త్రీలు ఉన్నారు. ఈ ట్రక్కు డ్రైవర్ అరెస్టుచేయబడినాడు.

అన్నిరంగాలలో ఉత్పత్తిని హెచ్చించాలి

ప్రజల తోడ్పాటుకు కేంద్ర ఆర్థికమంత్రి అపీల్

సికింద్రాబాద్, నవం 27

మూడవప్రణాళికను విజయవంతముగా పూర్తి చేయడానికై వివిధ రంగాలలో ఉత్పత్తిని పెంచడానికయి ప్రజలు తోడ్పడాలని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి కోరారు.

మూడవ ప్రణాళిక అందరికి సంబంధించినదని దానిపూర్తికి ప్రతిఒక్కరు సహకరించాలని అన్నారు.

హిందూ లాంప్ వర్క్స్ పదవ వార్షికోత్సవ సమావేశములో శ్రీ దేశాయి ప్రసంగించారు. మొదటి రెండు ప్రణాళికల పూర్తివల్ల ప్రజలలో ఉత్సాహం విశ్వాసం పెరిగిందని పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి గ్రామీణ విద్యుదీకరణకు పెద్దగా భారీ విద్యుత్ పరికరాల ఉత్పత్తిలో అభివృద్ధిని సాధిస్తున్నామని గూడా శ్రీ దేశాయి చెప్పారు. మూడవ ప్రణాళికానికి వ్యవసాయోత్పత్తులు పెరిగి ఆహారధాన్యాలదిగుమతుల మానడమేకాక దేశము ఆహారవిషయంలో స్వయం సమృద్ధము కాగలదన్నారు. పాల్గవ ప్రణాళికానికి అదేవిధముగా పారిశ్రామిక రంగంలో స్వయంసమృద్ధతను సాధించగలమని ఆశించారు.

మెదకులో రవీంద్ర శతవార్షిక జయంతి ఉత్సవాలు

సిద్దిపేట, నవంబర్ 27

మెదకుజిల్లా రవీంద్ర శతవార్షిక జయంతి ఉత్సవాలు సిద్దిపేట ప్రభుత్వ కళాశాలలో ఈనెల 8, 4, 5తేదీలలో జరిగినవి. 8వ తేదీ ఉదయము 8 గంటలకు కళాశాల అధ్యక్షులు శ్రీకృష్ణమూర్తిగారిచే జాతీయ పతాక వందనము జరిగినది. "వేర్ ది మైండ్ ఈజ్ అను రవీంద్రుని గీతము ప్రమాణ స్వీకారముగా అందరిచే పఠింపబడినది. సాయంత్రము 5 గంటలకు కళాశాల ప్రిన్సిపాలు శ్రీ ఎస్. కృష్ణమూర్తిగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగినది. రవీంద్ర శతవార్షిక ప్రత్యేకోద్యోగి శ్రీఆచంట జానకిరాంగారిచే రవీంద్రుని చిత్రపటము ఆవిష్కరింపబడినది. పిమ్మట శ్రీ ఆచంట జానకిరాంగారు "రవీంద్ర సందేశము"ను గురించి ఉపన్యసించిరి. రమ్య భావన, రమ్యజీవనము అనునవి రవీంద్రుని సందేశమనియు విశ్వకవి రవీంద్రుడు గొప్ప ప్రతిభాశాలియనియు మూడు తరముల భారతీయులను ప్రభావితులను జేసిన మహాకవి యనియు వారు వివరించిరి. తరువాత కళాశాల ఆంధ్రోపన్యాసకులు శ్రీ పరాశరం గోపాల కృష్ణమూర్తి "మహాకవి-రవీంద్రుడు" అను విషయమై ప్రసంగించిరి.

రాత్రికి కళాశాల అధ్యాపకులచే "కర్ణ-కుంతి" శ్రవ్యనాటకగా వేయబడినది. కర్ణుడు- వి. రామచంద్రరావు, (గణిత శాస్త్రోపన్యాసకులు) కుంతి - కె. పురుషోత్తం (ఆర్థిక శాస్త్రోపన్యాసకులు) తదుపరి కళాశాల విద్యార్థులచే రవీంద్రుని రచన "బలిదానం" నాటిక ప్రదర్శింపబడినది.

4వ తేదీన చిత్ర లేఖనము, రవీంద్రుని పద్యపఠనము, రవీంద్రునిగూర్చి వ్యాసరచన అనువానిలో పోటీలు జరుపబడినవి. జిల్లాలోని వివిధ పాఠశాలలనుండి కళాశాలనుండి విద్యార్థులు పాల్గొనిరి.

5వ తేదీ సాయంత్రము బహిరంగ సభకు ఉత్సవాచరణ సంఘాధ్యక్షులు జిల్లా కలెక్టరు శ్రీ టి.ఎన్. కపూరు అధ్యక్షత వహించిరి.కళాశాలముద్రిక చిత్రపటమును జిల్లా కలెక్టరు ఆవిష్కరించిరి. ఉస్మానియా విశ్వవిద్యాలయమున ఆంగ్లోపన్యాసకులు శ్రీపి.ఎల్. యస్. శర్మగారు రవీంద్రుని జీవిత విశేషములనుగూర్చి కవితామాధుర్యమునుగూర్చి ఆంగ్లమున ఉపన్యసించిరి. కళాశాల వైస్ ప్రిన్సిపాలు శ్రీ కె. పురుషోత్తంగారు రవీంద్రుని వేదాంత తత్వమును గురించియు, కళాశాల ఆంగ్లోపన్యాసకులు శ్రీ దిగవల్లి సూర్యప్రకాశరావుగారు "రవీంద్రుని విద్యాపద్ధతుల"ను గురించియు ప్రసంగించిరి. ఉత్సవాచరణ కార్యదర్శి ప్రిన్సిపాలు శ్రీ ఎస్. కృష్ణమూర్తిగారి అభినందనలతో సభముగిసినది. ప్రభుత్వ సమాచార పౌరసంబంధముల శాఖవారిచే టాగూరు జీవితముచలన చిత్ర ప్రదర్శన జరిగినది.

కుమారి సీత, కుమారి అన్నపూర్ణ గార్లచే గానకచేరి జరిగినది. హైదరాబాదు కూచిపూడి నృత్య నిలయము వారిచే భరతనాట్యము ప్రదర్శింపబడినది. సిద్దిపేట జూనియర్ బేసిక్ పాఠశాల విద్యార్థులచే "కాబూలివాలా" నాటకయును, ముదిగొండ ఈశ్వరచరణుచే కర్ణ ఏకపాత్రాభినయము జరిగింది.

ఎగిరే బైసికిల్

లండన్, నవం 27

ఇంజన్ లేదు. రెండుపెడల్సు సహాయంతో ప్రొపెల్లరు పని చేస్తుంది ఇది ఆకాశములో ఎగిరే బైసికిల్. హాంప్‌షైర్ లోని లాపమ్‌విమానాశ్రయములో ప్రయోగాలు చేస్తున్నారు ఎగిరే బైసికిలుతో. బ్రిటనులో తయారైన మొదటిఎగిరే బైసికిలు ఇదే.

ఇంతవరకూ నేలమీద తిరిగినది.త్వరలో ఆకాశంలోనికిపంపించుతారు. ఒలింపిక్ ఛాంపియన్ మార్టిన్ హైమన్ సారథ్యము వహిస్తారు.

ఎగిరేబైసికిల్ బరువు 180పౌన్లు మాత్రమే మిస్ అనేమార్సు డెన్ నాయకత్వాన సౌతాంప్టన్ విశ్వవిద్యాలయంలోని వైమానిక శాస్త్ర విద్యార్థులు కొంతమంది తయారు చేసినారు.

మరొకఎగిరేబైస్కిల్ నుహాట్ ఫీల్డులో డిహావిల్లెండ్స్ సంస్థ తయారు చేస్తున్నది. ఈ రెండు జట్లకూ రాయల్ ఎయిరోనాటికల్ సొసైటి పా 1,500 సహాయంగా ఇచ్చినది.

గ్రామసహాయకుల శిక్షణ శిబిరం

కొండపలకలలో నిర్వహణ

కరీంనగర్, నవం 27

ఇక్కడికి 18మైళ్ళదూరంలోవున్న కొండపలకల గ్రామంలో మూడు రోజులపాటు నిర్వహించబడ్డ గ్రామ సహాయకుల శిక్షణశిబిరాన్ని జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జె. చొక్కారావు ఈ నెల 21న ప్రారంభించారు. ప్రారంభోత్సవ సభలో కరీంనగర్ పంచాయతీ అధ్యక్షులు శ్రీ పి. వి. రమణారెడ్డి ప్రసంగిచారు పంచాయతీకి సంబంధించిన వివిధశాఖల విస్తరణాధికారులు శిబిరంలో శిక్షణ పొందిన వారికి వివిధ విషయాలనువివరించారు. వారు యీ సందర్భంలో ఆయా అంశాలపైజరిగిన చర్చలలో పాల్గొనటమేకాక శాములోధించిన విషయాలను ప్రాక్టికల్ ప్రయోగాలు చేసి చూపారు. శిబిరం ప్రారంభం కావటానికి ముందు బ్లాక్ అభివృద్ధి కాధికారి శ్రీ ఎస్. చంద్రయ్య జిల్లాపరిషత్తు అధ్యక్షునికి ఆహ్వానలకు స్వాగతంచెప్పారు.శిబిరముగింపు రోజున జరిగిన సభకు కిల్లెడిగ్రామసర్ పంచ్ శ్రీ యం. నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు శిబిరం నిర్వహించిన రోజులలో రాత్రులందు చలనచిత్రాలు ప్రదర్శించబడ్డాయి. వీటిని 8 వేల మంది తిలకించారు.

—...

ఫిన్‌లాండ్ తటస్థంగా ఉంటుంది

అధ్యక్షుడు కెక్కోనన్ ప్రకటన

హెల్సింకి, నవం 27

ఫిన్‌లాండు తటస్థంగా ఉండగలదని అవసరమయినప్పుడు తనకు సాన్నిహిత్య సోవియట్ యూనియన్‌తో సైనిక సంప్రతింపుల ప్రారంభించగలదని ఫిన్నిష్ అధ్యక్షుడు ఉర్హో కెక్కోనన్ గతరాత్రి ఫిన్నిష్ రేడియోనుండి ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

రష్యాకువెళ్ళి సోవియట్ ప్రధాని కృశ్చేవ్‌తో సంప్రతించివచ్చిన కెక్కోనన్ ప్రస్తుతం రష్యా సైనిక సంప్రదింపులకై చేసిన ప్రతిపాదనను విరమించుకున్నదని తెలిపారు. స్నేహ విశ్వాసాలపై రష్యా ఫిన్‌లాండుల సంబంధాలు యథాప్రకారం కొనసాగగలవని అన్నారు.

ఎం.పి లకు ఒకరకమైన దుస్తులు

లోకసభలో ప్రవేశ పెట్టబడగల అనధికార తీర్మానం

న్యూఢిల్లీ, నవం 27

లోకసభ సమావేశాలకు హాజరయ్యేప్పుడు ఎంపిలు ఒక అంగీకృతమైన దుస్తులధరించాలన్న ఒకకాంగ్రెస్ సభ్యుని తీర్మానం డిసెంబర్ 8వ లోకసభలో చర్చకు రాగలదు.

ఈతీర్మానాన్ని ఎన్. ఆర్. ఎమ్ స్వామి ప్రతిపాదిస్తున్నాడు. కళాశాలలు, పాఠశాలలవిద్యార్థులకై నిర్బంధ సైనిక శిక్షణను ప్రవేశపెట్టాలన్న రామ్‌సుభాగ్ సింగ్ తీర్మానం భారత రాజధానిలోని విదేశీయుల విగ్రహాలతొలగించాలన్న రామకృష్ణగుప్త తీర్మానంగూడా ఆరాడు చర్చకువచ్చే అవకాశం కలదు.

'బిస్ప్రిపెన్'మందు సీసాలో చచ్చిన ఈగ

లోకసభలో కేంద్ర ఆరోగ్య మంత్రి వివరణ

న్యూఢిల్లీ, నవం 27

బరోడా ఫార్మస్యూటికల్ కంపెనీ తయారుచేసిన "బిస్ప్రిపెన్" మందు బుడ్డీలో ఒకదానిలో చచ్చిన ఈగ కన్పించినందుకు 1961 అక్టోబరు 6 వ తేదీన మహారాష్ట్ర రాష్ట్రం మందుల కంట్రోలుశాఖ వెయ్యి బిస్ప్రిపెన్ సీసాలను స్వాధీనపర్చుకున్న మాట వాస్తవంకాదని, మచ్చు పరీక్షకు తీసుకున్న 80 సీసాలతోసహా బొంబాయిలోని వివిధ వ్యాపారులనుంచి 167 మందుసీసాలు మాత్రమే స్వాధీనపరుచుకున్నారనీ కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ ఈ మధ్య లోకసభలో శ్రీయుతులు డి.సి.శర్మ, యస్.ఆర్. మునిస్వామి, కోడియన్, పి జి. దేశ్, చునీలాల్ ప్రభృతుల ప్రశ్నకు యిచ్చిన లిఖిత సమాధానములో తెలియచేశారు. కేంద్రఆరోగ్య మంత్రి తమ సమాధానంలో యింకా యిలా తెలియచేశారు;

"ఆ విషయాన్ని గురించి మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్ర అధికారులు వెంటనే విచారణ జరిపారు, అక్టోబరు 5న పరేర్ లోని ఒక పశువుల ఆస్పత్రిలో ఆమందు సీసాలో ఒక ఈగ కనబడింది. ఆతగను పరీక్షించగా, దాని శరీరంలో కొన్నిభాగాలు మినహాగా మిగిలినవి మామూలుగానేవున్నాయి. ఆమందు తయారైన ఫ్యాక్టరీని పరీక్షించగా సాధారణ పరిస్థితులు ఈగ అందులోకి ప్రవేశించడానికి అవకాశం కన్పించలేదు. ఆ దఫా విడుదల చేసిన మందుసీసాలన్నీ తిరిగి కంపెనీకి తెప్పించాలని మేనేజిమెంటు ఉత్తర్వుచేసింది. సీసాలను మందుతోనింపి మీట్లుఅంటించేటప్పుడు బహుజాగ్రత్తగా పరీక్షచేయాలని కోరారు. ఫలితంగా ఆ మందును సీసాలలోకి ఎక్కించడం నిలిపివేసి ఆ వందరళములో తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి సరిచేస్తున్నారు."

కేంద్ర ఆరోగ్య శాఖ

ప్రస్తుత ఆర్థిక సంవత్సరాంతంలోగానే కేంద్ర ఆరోగ్యశాఖ సిబ్బందికొరకై ఒక అఖిల భారత సర్వీసు ఏర్పాటు చేయబడగలదని లోకసభలో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీడి.పి. కర్మార్కర్ శ్రీ ఎస్. ఎమ్. దెవ్. శ్రీసర్దార్ ఇకబ్బల్ సింగ్ అడిగిన ఒక ప్రశ్నకు లిఖితంగా సమాధానం ఇస్తూ తెలియచేశారు.

జబల్‌పూర్ మున్సిపల్ కార్పొరేషన్

జబల్‌పూర్, నవం 27

జబల్‌పూర్ మున్సిపల్ కార్పొరేషన్ పండిత మదనమోహన మాలవీయ విగ్రహాన్ని కార్పొరేషన్ ఆవరణలో వెలకొల్పడానికి నిర్ణయించింది. ఈకార్పొరేషన్ ఇంకా జబల్‌పూర్ నగరంలోని ప్రధానమైనపార్కులలో ఒకదానియందు మహాత్మా గాంధి విగ్రహాన్ని ప్రతిష్ఠించుటకు నిర్ణయించింది.

.....

కార్మిక సంఘాల సమోదు

హైదరాబాదు, నవం 27

గోల్డన్ బాక్సో కంపెనీ పనివారల సంఘం (అగ్రహారం పోస్టు, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా) కార్మిక సంఘాల చట్టంక్రింద నమోదు చేశారు. శ్రీ ఎ. సర్వేశ్వరరావు, శ్రీ జి. సింహాచలంగారు యీ సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా వ్యవహరిస్తున్నారు.

తణుకు డివిజనల్ హోటల్ పనివారల సంఘం (దొడ్డిసళ్ళవారి వీధి, 8వ వార్డు, తణుకు) కార్మిక సంఘాల చట్టంక్రింద నమోదైంది. శ్రీ ఎ. శ్రీరామమూర్తి, శ్రీయస్. దామోదరన్ గారలు దీని అధ్యక్ష కార్యదర్శులు.

తుని సినిమాపని వారల సంఘము (ప్రెసిడెంట్ హౌస్, వీరవరపు పేట, తుని. తూర్పు గోదావరిజిల్లా- కార్మిక సంఘాల చట్టంక్రింద నమోదైంది. శ్రీ బీశెట్టి కృష్ణమూర్తి, శ్రీ జె. వి. కె. పట్నాయక్ యీ సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా వున్నారు.

మునిసిపల్ ఉద్యోగుల సంఘము రైల్వే ఫీడర్ రోడ్డు, నెల్లూరు జిల్లా- కార్మిక సంఘాల చట్టంక్రింద నమోదైంది. శ్రీ టి. రాయప్ప, శ్రీ ఎం రామచంద్రయ్య దీనికి అధ్యక్ష కార్యదర్శులు

హోటలు పనివారల సంఘం- ఇంజనీరింగు కళాశాల, అనంతపురం జిల్లా- కార్మిక సంఘాల చట్టంక్రింద నమోదైంది. శ్రీ కె. రామారావు, శ్రీ కె. పి. కన్నన్ దీని అధ్యక్ష కార్యదర్శులు.

తెనాలి పట్టణ కాఫీ పనివారల సంఘం- గంగానమల్ పేట, అగ్నికుల క్షత్రియ వీధి, నెం. 1, ఇంటినెం.18, తెనాలి, గుంటూరు జిల్లా- కార్మిక సంఘాల చట్టాంక్రింద నమోదైంది. శ్రీ కోటగిరి వీరయ్య, శ్రీ వై. వీరయ్య దీని అధ్యక్ష కార్యదర్శులు.

ఇటీవల అనేక రాష్ట్రాలలో పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యాల కల్పన ప్రారంభింపబడింది. ఇది ఒరిస్సాలో ఒకపాఠశాలలోని దృశ్యం.

వల్లభాపురంలో గ్రామసేవక్ సన్మానము

నల్లగొండజిల్లా పరిషత్ అధ్యక్షునిచే

సూర్యాపేట, నవం 27

నల్లగొండ జిల్లాలో పనిచేయుచున్న సమస్త గ్రామ సేవకులలో ఉత్తమ గ్రామసేవకునిగా ప్రభుత్వంచే నిర్ణయించబడిన శ్రీ యం.ఎ. జబ్బారు అను గ్రామసేవక్‌కు జిల్లా పరిషత్తు అధ్యక్షులయిన శ్రీ జి. యస్. రెడ్డిచే బహుమాన ప్రధానము జరిగెను.

ఈ సన్మానసభ గ్రామసేవక్ పని చేయుచున్న వల్లభాపురం అను గ్రామములో ఏర్పాటు చేయబడెను. యీ కార్యక్రమమునకు చుట్టుప్రక్కనఉన్న గ్రామాల ప్రజలు, వారివారి గ్రామములలో నిత్యము, తమ శ్రేయోభిలాషిగా మెలగుచున్న గ్రామ సేవకునకు తమ పూళ్ళలో జరుగుచున్న సన్మానదృశ్యాన్ని సంభ్రమాశ్చర్యములతో తిలకించారు.

ఈ సందర్భంలో సమితి అధ్యక్షులు శ్రీ రౌతు రాజేశ్వరరావు అధ్యక్షతన ఒక బహిరంగసభ ఏర్పాటు చేయబడెను. అందు జిల్లా అధ్యక్షులు గ్రామసేవకుని కృషి, అతని కార్యదక్షతను కొనియాడిరి. ఇతని మాదిరిగానే మిగతా కార్యకర్తలందరు శ్రద్ధాసక్తులతో కృషి చేయాలనిమరియు ఉత్తమ స్థాయిలో పనినెరవేర్చుటకు, ప్రజలుముఖ్యముగా పంచాయతీబోర్డు సభ్యులు, సమితి కార్యకర్తలకు తోడ్పడవలయునని విజ్ఞప్తి చేసిరి.

అనంతరం శ్రీ రౌతు రాజేశ్వరరావు, శ్రీ బి పిట్టారెడ్డి సమితి ఉపాధ్యక్షులు, మరియు యస్. ఎ. శాస్త్రి, యితర ప్రముఖులు ఉపన్యసించిరి. సన్మాన కార్యక్రమమునకు పూర్వము శ్రీ జి. యస్. రెడ్డి వల్లభాపురం గ్రామములో పాఠశాల భవన ప్రారంభోత్సవము చేసిరి.

ఏ గ్రామస్థులు సహాయ సహకారములతో, శ్రీ జబ్బారు, ఆదర్శవంతమయిన పనులు చేయగలిగారో వారి సమక్షములో యీ ఘనమైన సన్మానము వారి గ్రామసేవక్‌కు జరుగుట అందరికిని ఆనంద దాయకమైనది.

...—

నాగేశ్వరరావు, రేలంగి నటించే చిత్రాలు

బాగుంటాయని ప్రణాళికలమంత్రి ప్రకటన

కర్నూలు, నవంబర్ 27

ప్రణాళికలమంత్రి శ్రీపి.రంగారెడ్డి కర్నూలు శ్రీ శాయిబాబ టాకీసులో ప్రదర్శిస్తున్న రాజశ్రీ "శభాష్ రాజా" చిత్రాన్ని తిలకించి ఆ చిత్రమును గురించి మాట్లాడుతూ ఇలాఅన్నారు:

"రాజశ్రీవారు ఈనాడు జరుగుచున్న సంఘటనలను దృష్టిలో ఉంచుకొని ఒకే కుటుంబములోని సోదరులు విరుద్ధమై కాలాలతో దండి కలియడము చాల బాగున్నదన్నారు. శ్రీ నాగేశ్వరరావు; శ్రీరేలంగి నటిస్తున్న చిత్రము తప్పక బాగుంటుంది. శాంతి నివాసం" చిత్ర జంటలు శ్రీ శాంతారావు, దేవిక-నటి రాజసులోచన, గిరిజ తమ నటనకు ముక్తపరిగానము; సంగీతము బాగుందని తెలిపారు.

మంత్రి రాగానే థియేటరు యజమాని శ్రీ కె. నాగిరెడ్డి స్వాగతము తెలిపారు.

(స్వ..వి)

మేనార్డురచించిన టాగూరు బొమ్మ

లండన్, నవం 27

భారతదేశంలో నలుగురు గవర్నర్లకు ఇదివరకు ఆంగరక్షకుడుగా పని చేసిన ఒకబ్రిటిష్ ఉద్యోగి చిత్రించిన టాగూరు బొమ్మను టాగూరు శతజయంతి ఉత్సవాలప్రదర్శనలో చూపిస్తున్నారు. ప్రదర్శనకు శ్రీ మాక్మిలన్ ప్రారంభోత్సవం చేసిన సంగతి తెలిసినదే.ఈ సైనికోద్యోగిపేరు లెఫ్టినెంట్ కర్నల్ ఆలిస్టర్ మేనార్డు. 1928-28 సంవత్సరాలలో భారతద

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

బుధవారం నవంబరు 29

415.4 మీ (741) కిలోసై

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 గోస పీడు షేక్ హుస్సేన్ సాహెబ్: నాదస్వరం, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ్ గౌడ్ సారంగ్, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికులకు(విజయవాడనుండి రిలే) 1-00 మహిళాసమాజం, 1-30 ఎస్. ఎస్. బాలముకుంద్: ఖయాల్ దేశ్, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 కదంబ కార్యక్రమము(ఉర్దూ), 7-00 తె-వా, 7-15 అదాన్ ప్రదాన్, 7-30 శ్రోతలు కోరిన పాటలు, 8-00 ఎదురు చూడని వరుడు, హాస్యనాటిక (మద్రాస్ నుండి రిలే), 8-30 వి. సరస్వతి: వీణ, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీ నుండి రిలే. 9-50 సుగమ్ సంగీత్, 10-00 ఎస్. ఎస్. బాలముకుంద్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 ఉపద్రష్ట కృష్ణమూర్తి, 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 గోసీడు షేక్ హుస్సేన్ సాహెబ్: నాదస్వరం 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-15 సంగీత నాటక గీతాలు, 9-30 హైదరాబాదు ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 భక్తి రంజని.(హైదరాబాద్ నుండి రిలే) 6-55 ప్రసార తరంగిణి 7-00 తె.వా, 7-15 సంగీత శిక్షణ, 7-45 హైదరాబాద్ వలె, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 లలిత సంగీతం, 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే), 12-10 రాష్ట్ర గానము, 12-30 కార్మికులకార్యక్రమము, 1-00 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే), 1-30 వి. అనసూయాదేవి: వీణ, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 బొమ్మరిల్లు పాటలు, 7-45 లలిత సంగీతము: గణేశ్వరరావు బాబూరావు 8-00 ఎదురుచూడని వరుడు, హాస్యనాటిక, (మద్రాస్ నుండి రిలే), 8-30 ఆకాశవాణి వాద్యబృందం, 8 55 నేటిపార్లమెంటు విశేషాలు, 9-00 అం-వా, 9-15 లలిత సంగీతం: గణేశ్వరరావు బాబూరావు, 9 30 ఢిల్లీ నుండి రిలే, 9.45 వి. అనసూయాదేవి:వీణ, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

.....

విశ్వకవి రవీంద్రనాథ టాగూర్

డాక్టరు సిల్రెడ్ ఈస్టుబోర్న్ ప్రసంగం

న్యూఢిల్లీ, నవంబర్ 27

స్టాక్ హోంలో విశ్వకవి టాగూర్ శతజయంతి ఉత్సవాలలో ఒక భాగముగా స్వీడన్ భారతీయ సంఘము ఆధ్వర్యాన నవంబర్ 22వ తేదీన జరిగిన ఒక సమావేశములో స్వీడన్ దేశపు సుప్రసిద్ధ తత్త్వశాస్త్రవేత్త డాక్టర్ సిల్రెడ్ ఈస్టుబోర్న్ "ఆధునిక నాగరకతపై టాగూర్ అభిప్రాయాలు" అన్న విషయమై ప్రసంగించారు.

డా॥ ఈస్టుబోర్న్‌కు టాగూర్‌తో వ్యక్తిగతమైన స్నేహము కూడా ఉన్నది. మానవ సమైక్యత, ప్రాకృతిక మూల మధ్య భావసామరస్యమువంటి విషయాలపై టాగూర్ కుగల ప్రగాఢమైన అభిప్రాయాలను గురించి ప్రసంగిస్తూ డాక్టరు ఈస్టుబోర్న్ పూర్వ, ఆధునిక సంప్రదాయాలు, విలువల మేలుకలయికకై టాగూర్ తన జీవితాన్ని ఎలా అంకితము చేసిందీ వివరించారు.

ఈ యన ప్రసంగము తరువాత స్వీడన్ దేశపు సుప్రసిద్ధ నటి శ్రీమతి బిర్గిట్టా పాల్ బర్గు, ప్రొఫెసర్ రిచెర్డు శాక్సు టాగూర్ పద్యరచనలనుచదివి వినిపించారు.

ప్రకటన

ఆగ్జిలరీ నర్సెస్—సుంత్రసానుల కోర్సు— ఆంధ్రప్రదేశ్

నిజామాబాద్ గవర్నమెంట్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్‌లో 1-1-1962 నుండి ప్రారంభించబడుచున్న పై కోర్సులకు మహిళా అభ్యర్థినులనుండి 10-12-61 తేదీ వరకు దరఖాస్తులు కోరబడు చున్నవి.

ఖనీస సాధారణ విద్యాయోగ్యతలు (ఎ) పాఠశాలలో 7వ తరగతి వరకు చదివి యుండవలెను. (బి) గణితము సైన్సు 7వ తరగతి స్థాయి వరకు చదివియుండి, ఏ భాషలోనైన ప్రవేశ పరీక్ష ప్యాస యి వుండవలెను.

బోధనాభాష తెలుగు. 1-1-1962కు 17 సంవత్సరములు నిండియు 30 సంవత్సరములు పూర్తికాని వయస్సు కలిగి యుండవలెను. దరఖాస్తు దారులు తమ దరఖాస్తులో దిగువ వివరముల పేర్కొనుచు దరఖాస్తులను, సూపరింటెండెంట్, గవర్నమెంట్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్, నిజామాబాద్‌కు 10-12-1961 సా॥ 4-00 గం. వరకు అందజేయవలెను.

(1) పూర్తి పేరు (పెద్దక్షరములలో)
(2) అడ్రసు
(3) వయస్సు, పుట్టినతేది
(4) వర్గము; వెనుకబడ్డ తరగతుల వారయ్యేయెడల (డిప్యూటీ తహసీల్‌దార్ పదవికంటే తక్కువ కాకుండావున్నట్టి రెవిన్యూ అధికారుల నుండి సర్టిఫికెట్ పొంది జతపరుచవలెను)
(5) విద్యాయోగ్యతలు
(6) పుట్టిన ప్రదేశము
(7) ఒంటరిగాను/ వివాహిత/ విధవ
(8) అభ్యర్థిని సంతకము

ఈ కోర్సు రెండు సంవత్సరముల వరకు పొడిగించి, ప్రతి అభ్యర్థినికి నెలకు రు. 50/- చొప్పున అన్ని అలవెన్సులు కలుపుకొని చెల్లించబడును. సూపరింటెండెంట్ చే ఇంటర్‌వ్యూకు పిలువబడినప్పుడు అభ్యర్థిని తమ స్వంత ఖర్చుపై సెలక్షన్ కమిటి ముందు హాజరుకావలెను. సీట్లు (20) మాత్రమే గలవు. నిజామాబాద్ జిల్లా అభ్యర్థినులకు ప్రాధాన్యత యివ్వబడును.

(డా॥ ఎమ్ డి. గులామ్‌సబి)
సూపరింటెండెంట్ & జిల్లా వైద్యాధికారి
నిజామాబాద్.

స్థాపితం 1920
రెడ్డి అండ్ కో, రిజిస్టర్డ్
గోపాలపురం. తూ॥గో॥జిల్లా
కుష్ఠు బాల్లి మేహపొడ
శాస్త్రీయ వగైరా చర్మ, సుఖ, స్త్రీల కుసుమ వ్యాధులకు గ్యారంటీ చికిత్స
ఆయుర్వేద ఔషధములు లభించును.
REDDY & CO. (REGD) GOPALAPURAM, E.G. Dt. (A.P.)
కేటలాగు సలహా ఉచితము.
రెడ్డి అండ్ కంపెని.
బ్రాంచి ఆఫీసు: 8560. కింగ్స్‌వే, సికింద్రాబాద్.

ప్రభుత్వ సంస్థల నిర్వహణ

కృష్ణమీనన్ కమిటీసిఫార్సులపై ప్రభుత్వ నిర్ణయాలు

న్యూఢిల్లీ, నవంబరు 27

ప్రభుత్వ సంస్థలనిర్వహణనుగురించి శ్రీ కృష్ణమీనన్ సంఘం సమర్పించిన నివేదికలోని ప్రధాన సిఫార్సులపై ప్రభుత్వంచేసిన నిర్ణయాలను కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మనుభాయ్ షా ఈ మధ్య లోక్‌సభలో శ్రీయుతులు రామకృష్ణన్ గుప్తా, యమ్.ఆర్. మునిస్వామిల ప్రశ్నకు ఇచ్చిన లిఖిత సమాధానంలో వెల్లడించారు. అందులో ఇంకా ఇలా వుంది:

"ప్రభుత్వ సంస్థల నిర్వహణ విషయములో పార్లమెంటు ఉభయసభల సభ్యులతోకూడిన ఒక సంఘాన్ని నెలకొల్పాలన్న సిఫార్సును ప్రభుత్వం ఆమోదించింది. అట్టి సంఘాన్ని నెలకొల్పడానికి ఒక ముసాయిదా తీర్మానము పరిశీలనలోవున్నది. మేనేజిమెంటు బోర్డులలో పార్లమెంటుసభ్యులను నియమించరాదన్న సిఫార్సును కూడా ప్రభుత్వం ఆమోదించింది. ప్రభుత్వ కంపెనీల డైరెక్టర్ల బోర్డులలో ఏ ప్రభుత్వశాఖ లేక మంత్రిత్వశాఖకు చెందిన కార్యదర్శి డైరెక్టరుగా నియమించబడరాదన్న సిఫార్సునూ, కార్యదర్శికవిధులను నిర్వహించే ఏ ఉద్యోగీ కూడా మూడులేక నాలుగు కంపెనీలకంటె ఎక్కువ వాటిలో డైరెక్టరుగా నియమించబడరాదన్న సిఫార్సునూ కూడా ఆమోదించింది.

ప్రభుత్వ రంగంలోని సంస్థల డైరెక్టర్ల బోర్డులలో వ్యాపార సంబంధాలుగలవారిని డైరెక్టర్లుగా నియమించే విషయంలోపూర్తికాలపు డైరెక్టరుగా వుండే వారెవరికీ వ్యాపార సంబంధాలు వుండరాదు. తమ విధుల నిర్వహణకూ, స్వంత వ్యాపారానికి సంఘర్షణ ప్రత్యక్షంగాగానిపరోక్షంగా గానిరానిసందర్భాలలో పార్టుటైం డైరెక్టర్లను నియమించవచ్చును. వివిధ సంస్థల డైరెక్టర్ల బోర్డులను పునర్వ్యవస్థీకరిస్తూ ఈ నిర్ణయాలుఅమలు జరుపుతాం.

అధ్యక్షుడు, మేనేజింగు డైరెక్టరూ ప్రభుత్వంచేత నియమించబడాలని నిర్ణయించారు. బాగా చిన్నసంస్థల విషయంలోతప్పనిసరికాదాటికి పూర్తికాలానికే వారిని నియమించాలి. ప్రభుత్వ కంపెనీలు లేక కార్పొరేషన్ల డైరెక్టర్ల బోర్డులో ఆర్థిక మంత్రిత్వశాఖ, పాలక మంత్రిత్వశాఖల ఒక్కొక్క ప్రతినిధి వుండాలి. బోర్డులోనిఅన్ని పదవులూ కంపెనీ ఉద్యోగులకే ప్రత్యేకించాలన్న నిర్ధారణం, డైరెక్టరుగా నియమితుడైన ఆ కంపెనీ ఉద్యోగికి కంపెనీలో ఆయన పూర్వపు ఉద్యోగం అల్లాగే వుండాలన్నవే ఆ వరణయోగ్యంగా లేవు. ఒక ఉద్యోగిని డైరెక్టరుగా నియమిస్తే పూర్తికాలం ఆ పదవిలో నియమిస్తారు.

ఉద్యోగాల విషయంలో నెలకు 2,000 రూపాయలు అంతకుమించిన మూలవేతనంగల ఉద్యోగాలకు జరిగే నియామకాలు అధ్యక్షుని ఆమోదం పొందవలసివున్నది. ఇప్పుడావరిమితిని 2250 రూపాయలకు పెంచడానికి నిర్ణయించారు. ప్రాతిపదిక వేతనం, లేక తత్సమాన వేతనం రు. 2250కు పైగా వున్నవాటికి ప్రభుత్వామోదానికి లోబడి చేయాలి. కంపెనీల నిబంధనలను అవసరమైన సందర్భాలలో సవరిస్తారు.

ప్రభుత్వ సంస్థల డైరెక్టర్లబోర్డు అధ్యక్షుని అధికారాల విషయంలో బోర్డు నిర్ణయాలను తోసిరాజన్న అధికారం, బోర్డును సంప్రదించకుండా నిర్ణయంచేసే అధికారం ఉండాలని కృష్ణమీనన్ సంఘం సిఫార్సుచేసింది. అధ్యక్షుడు తనఉద్దేశ్యంలో అవసరమనితోస్తే ప్రెసిడెంటు నిర్ణయానికి ప్రత్యేకించే అధికారం అధ్యక్షునికి వుండాలని ప్రభుత్వం నిర్ణయించింది. బోర్డుచేసిన ఏ నిర్ణయానైనా లేక ప్రతిపాదనపైనైనా చర్యను కేంద్ర ఆమోదం వచ్చేవరకూ నిలుపుచేసేఅధికారం డైరెక్టరు ఇచ్చే నిబంధనను తొలగించాలని, కంపెనీల నిబంధనావళిలో కొత్తగా అదిచేర్చరాదనికూడా నిర్ణయించారు.

రాష్ట్ర మాజీసైనిక సంఘ నూతన కార్యవర్గం

హైదరాబాద్, నవంబర్ 27

ఎ. సి. గార్డ్సులో నిన్న జరిగిన రాష్ట్ర మాజీసైనిక సంఘ సర్వసభ్య సమావేశములో సంఘ అధ్యక్షులుగా నవాబ్ ముకరంజా బహాదూర్ తిరిగి ఎన్నికైనారు. ఉపాధ్యక్షులుగా కర్నల్ డా॥ మదన్‌గోపాల్ సయిన్ సర్, లెఫ్టినెంట్ కర్నల్ ఎస్. ఏ. మీర్జా, సంస్థ చైర్మన్, సెక్రటరీ జనరల్ పదవులకు శ్రీమతి రోడా మిస్త్రీ ఎం. ఎల్. ఏ; కెప్టెన్ జహీరుద్దీన్ అన్సారీ యెన్నికైనారు సంస్థ పోషకులుగా ఉండవలసిందని స్టేషన్ కమాండర్ బ్రిగేడియర్ ఎస్. ఎస్. మాలిక్, బ్రిగేడియర్ బౌఫిక్ అలీలను కోరుటకు సమావేశములో నిర్ణయము తీసుకోబడినది. బ్రాంచి కార్యదర్శి పదవికి కెప్టెన్ మెహర్ సింగ్ జోల్లీ ఎన్నికైనారు.

కామన్వెల్తు దేశాల విద్యామంత్రుల సమావేశం

ఢిల్లీలో జనవరి 11నుంచి 25వరకు

న్యూఢిల్లీ, నవం 27

కామన్వెల్తు దేశాల విద్యామంత్రులు న్యూఢిల్లీలో 1962 జనవరిలో జరిగే కామన్వెల్తుదేశాల విద్యా మంత్రుల ద్వితీయ సమావేశానికి ఆహ్వానించడం జరిగినదని లండన్ లోని కామన్వెల్తు దేశాల విద్యా వ్యవహారాల అనుసంధాన సంఘం లండన్‌లో ప్రకటించినట్లు కేంద్ర విద్యామంత్రిత్వశాఖ ఒకపత్రికా ప్రకటనలో తెలియచేసింది.

1962 జనవరి 11వ తేదీన భారత ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ స్థానిక విజ్ఞానభవనంలో ఈ సమావేశాన్ని ప్రారంభిస్తారు కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. యల్. శ్రీమాలి అధ్యక్షులు పదమూడు కామన్వెల్తుదేశాలనుంచి, వలస ప్రాంతాలనుంచి మొత్తం 210 మంది ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరవుతారు. ఈ సమావేశం జనవరి 25తో పూర్తి అయిపోయినా, జనవరి 26న జరిగే రిపబ్లిక్ దినోత్సవ కార్యక్రమాలను చూడడానికి వారు వుండిపోతారు.

ఈ సమావేశం తాలూకు చర్చనీయాంశాలు కామన్వెల్తు దేశాల విద్యా వ్యవహారాల అనుసంధాన సంఘము ఆయా ప్రభుత్వాలను సంప్రదించి నిర్ణయించింది చర్చనీయాంశాలు: కామన్వెల్తు దేశాల స్కాలర్‌షిప్పులు, ఫెల్లోషిప్పుల పథకాలు తాలూకు నివేదికల పరిశీలన, వాటి నిర్వహణకు మెరుగుపరచడానికి అనువైన చర్యలు సూచించడము, అధ్యాపక శిక్షణ పథకాల పరిశీలన, మెరుగు పరచడానికి సిఫార్సులు; ఇతర కామన్వెల్తు దేశాలలోని విశ్వ విద్యాలయాలు, విద్యా సంస్థలలో పనిచేయడానికి అధ్యాపకుల వినిమయం పరిశీలన, సాంకేతిక విద్యా పథకాల పరిశీలన, సిఫార్సులు, కామన్వెల్తు దేశాల విద్యా వ్యవహారాల అనుసంధాన సంఘం, అనుసంధానక యూనిటు తాలూకు నివేదికల పరిశీలన.

కామన్వెల్తు దేశాల స్కాలర్‌షిప్పులు, ఫెల్లోషిప్పుల పథకాలను యీసారిందాటాటికి కల్పించి విస్తరింపచేయడం: 1. విద్యార్థియొక్క స్వదేశములో లేని ప్రాతిపదిక వృత్తి శిక్షణ, విశ్వ విద్యాలయాలు కళాశాలలో వయోజన విద్యకు సంబంధించిన అండర్ గ్రాడ్యుయేటు విద్య, 3. సాంకేతికకళాశాలలో పోస్టుగ్రాడ్యుయేటు విద్యాదశ క్రింద విద్యా బోధన, 4 అనుభవజ్ఞులయిన విద్యావేత్తల స్వల్పకాలిక పర్యటనలు, పర్యాయాపు గ్రాంట్లు, పాఠ్యగ్రంథాలు, యితర గ్రంథాల తయారీలో సహకారం; సాంఘికవిద్య, గ్రామీణ విద్యల విషయంలో సహకారం, విద్యా విస్తరణకు సంబంధించిన ఆర్థిక సమస్యల పరిశీలన, పాఠశాలల నిర్మాణం, విజ్ఞానశాస్త్రం, గణిత శాస్త్రాల బోధన, శ్రవ్యదృశ్య విద్యా పరికరాలు, పెలిజినుల వాడకం మొదలయినవి.

1958 సెప్టెంబర్‌లో మాంట్రియల్‌లో జరిగిన వర్తక, ఆర్థిక వ్యవహారాల సభలో కామన్వెల్తు దేశాల విద్యా వ్యవహారాల తొలి సమావేశం 1959 జూలైలో ఆక్సఫర్డులో జరిగింది ఆ సమావేశం సిఫార్సు ఫలితముగా కామన్వెల్తుదేశాల విద్యావ్యవహారాల అనుసంధాన సంఘం నెలకొల్పబడింది. ఆ సమావేశం ఆమోదించిన విద్యాభివృద్ధి సహాయ పథకాలు అమలును పరిశీలించడం యీ సంఘం యొక్క లక్ష్యం కామన్వెల్తు లోనిప్రతిదేశానికి చెందిన ఒక్కొక్క ప్రతినిధి, బ్రిటిష్ వలస ప్రాంతాలనుంచి ఒక ప్రతినిధి, కోఆప్టు చేసుకున్న సభ్యులు వుంటారు. బ్రిస్టల్ విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ ఫిలిప్ మారిస్ దీనికి అధ్యక్షులు.

కృష్ణా గోదావరి నదీ జలాల సమస్య

రేపు రాష్ట్ర ఎం.పి. లతో ముఖ్యమంత్రి, పబ్లిక్ వర్క్సు మంత్రి చర్చ

హైదరాబాద్, నవం 27

కృష్ణా-గోదావరి నదీజలాల పంపకము, గుల్జారీలాల్ కమిషన్ ఈసమస్యపై అనేకరిస్తున్న విధానం గూర్చి రాష్ట్ర పార్లమెంటు సభ్యులతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ అల్లూరిసత్యనారాయణరాజు ఈనెల28న చర్చించగలరు.

కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ ఈనెల 28,29 వ తేదీలలో సమావేశమై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అభ్యర్థుల లిస్టును పరిశీలించి నికరపరచగలదు. అందుకుగాను ఈఇద్దరు మంత్రులు ఢిల్లీలోఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నదీజలాలపై 1951 ఒప్పందంలో మౌలికమయిన మార్పులు చేయడానికి వ్యతిరేకముగా ఉన్నదన్న విషయం అంతా ఎరిగినదే.

ఇండియాలో సమృద్ధిగా పాడిపంటలు

అనతికాలంలో సాధ్యమని అమెరికన్ వ్యవసాయ నిపుణుని భావం

కోయంబత్తూరు, నవం 27

భారతదేశంలో వ్యవసాయం అత్యద్భుత ప్రగతి సాధించబోతున్నది. వచ్చే పదేళ్ళలో ఉత్పత్తుల్లో గణనీయమైన అభివృద్ధి సాధించగలదు అని అమెరికన్ వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ ఎల్.ఎన్. స్కోల్డు పేర్కొనించారు. ప్రొఫెసర్ స్కోల్డు కోయంబత్తూర్ వ్యవసాయ కళాశాల ఇన్‌స్టిట్యూటులో గత తొమ్మిది మాసాలుగా వ్యవసాయ సలహాదారుగా ఉంటున్నారు.

పెన్సి (అమెరికా) యూనివర్సిటీలో అగ్రానమీశాఖ ప్రధానాధికారి అయిన ప్రొఫెసర్ స్కోల్డు ఇండియాలోని అమెరికా సాంకేతిక సహకార సంస్థ (టి సి యం) కార్యక్రమం క్రింద వ్యవసాయ శాస్త్రబోధన, పరిశోధన అభివృద్ధికి తోడ్పడే నిమిత్తం రెండేళ్ళపాటు కోయంబత్తూరు కాలేజీలో పని చేస్తారు. ప్రస్తుతం ఆయన ఈ విషయములో సమగ్రమైన సిఫార్సులను రూపొందించారు.

కోయంబత్తూరు ప్రాంతములో వ్యవసాయ వర్ధతులపై చేసిన పరిశీలనను ఆధారంగా చేసుకొని తాను ఈ సంగతి చెప్పగలుగుతున్నానన్నారాయన. ఆయనఇట్లా అన్నారు:"అదృష్టవశాత్తు కోయంబత్తూరు ప్రాంతంలో మద్రాసురాష్ట్రంలోనూ వ్యవసాయం బాగా ఉన్నది."

కోయంబత్తూరు వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టరు బి. డబ్ల్యు. ఎస్. పొన్నయ్య ప్రొఫెసర్ స్కోల్డు నివేదిక కోసం అత్యంత ఆసక్తితో ఎదురు చూస్తున్నాము, అన్నారు. ఇక్కడ వ్యవసాయాన్ని గురించిన పూర్వాపరాలను, స్థానిక పరిస్థితులను అర్థం చేసుకోవటంలో ఆయన అపారమైన ఓర్పును ప్రదర్శించారని డాక్టర్ పొన్నయ్య మెచ్చుకున్నారు.

కోయంబత్తూరు కాలేజీలో అమలు జరిపించబడుతున్న కార్యక్రమం,ముఖ్యముగా ప్రయోగాత్మక కార్యకలాపాలంటే ప్రొఫెసర్ స్కోల్డుకి ఎంతో ఇష్టం. అండర్ గ్రాడ్యుయేట్ కార్యక్రమంలో అనుభవంకోసం విద్యార్థులు వివిధరకాల పంటలు పండించడానికి ఫైనలియర్ (నాల్గవ సంవత్సరం)లో కొన్ని వెలలపాటు ప్రామాణిక వ్యవసాయ క్షేత్రాలలోనూ, గ్రామాలలోనూ ప్రత్యక్షానుభవం కోసం గడపటానికి ఈ కార్యక్రమంలో ఉన్నపర్యాట్లు ఎంతో ఉపయుక్తమైనవి. అమెరికాలో వ్యవసాయ విద్యార్థులలాగా కాక ఇక్కడి విద్యార్థులుకేవ్యవసాయ కళాశాలలో చేరకముందు వ్యవసాయంలో అనుభవం తక్కువ కాబట్టి,ఈ కార్యక్రమం ఎంతైనా అవసర మవుతుంది అన్నారాయన.

చీడల నిరోధం, పచ్చిఆకు యెరువుల వంటి అంశాలపై అగ్రానమీశాఖలోని అధ్యాపకులకు పోస్టు గ్రాడ్యుయేటువిద్యార్థులకు ప్రొఫెసరుస్కోల్డు అనేక గోష్ఠులు జరిపి ఉన్నారు. (భూసార పరిశీలన, పంటలు పండించటానికి సంబంధించిన అగ్రానమీ వ్యవసాయ బోధనా కార్యక్రమంలోని ఎ.బి.సి. సిలబస్ - అగ్రానమీ, బాటనీ, కెమిస్ట్రీ-లో ఒకటి) వ్యవసాయంలో ఎం. ఎస్ సి, పి హెచ్.డి. డిగ్రీలకు తయారౌతున్న విద్యార్థులను కూడాప్రొఫెసరుస్కోల్డు కలిసికొని క్రమబద్ధమయిన థీసిస్- రచనను గురించి మాట్లాడారు.

ఈ కళాశాలలో అగ్రానమిస్టు అగ్రానమీలో అసోసియేటు ప్రొఫెసర్ శ్రీ ఎస్. రాజరత్నమ్ చెట్టియారుతో శ్రీ స్కోల్డు కలిసి పనిచేస్తారు. మదరాసు ప్రభుత్వంలో వ్యవసాయ పరిశోధన క్షేత్రాల సూపరింటెండెంటుగా చాలాకాలము పనిచేసి ఉన్న శ్రీ చెట్టియార్, తాను ముప్పయోపడిలోఉన్నప్పుడు రైతులచేత ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబింపచేయటము కష్టముగా ఉండేదనీ, కానీ ఇప్పుడు రైతులు తన సలహాలను తీసుకొంటున్నారనీ చెప్పారు.

భారత వ్యావసాయిక రంగంలో గత 25 సంవత్సరాలలో సాధించిన అభివృద్ధి అంతా క్లుప్తముగా శ్రీచెట్టియార్ అనుభవములోనిదేననీ, ఈసమయములోనే ఉత్పత్తి, ప్రతిష్టంభన తొలగి పోయిందని చెప్పారు శ్రీ స్కోల్డు. భూములకు అదనముగా ఎరువులు వేయటం, మేలురకం విత్తనాల వాడకం ఆధునిక సేద్యపు పరికరాలు ఉపయోగించటముద్వారా వ్యవసాయోత్పత్తుల్లో అభివృద్ధి సాధించటం జరిగిందన్నారాయన సాంప్రదాయిక వ్యవసాయ పద్ధతులను సమగ్రముగా పునః పరిశీలన చేయటము ద్వారా ఇండియా వ్యవసాయములో త్వరలోనే గొప్ప ప్రగతిని సాధించవచ్చునన్నారాయన.

ఇట్టి అభివృద్ధిలో అధిక భాగము కోయంబత్తూరు కాలేజీలో ఉత్తమ బోధన, పరిశోధన సంస్థలు, ప్రయోగ క్షేత్రాలలో ప్రతిబింబిస్తున్నది. వీటిలో ఒకటైన ప్రాంతీయ పరిశోధన కేంద్రం ఈ ప్రాంతములో పండించే జొన్నకు బదులు ఎక్కువ రాలుబడి గల మిశ్రమ జాతి మొక్కజొన్నను బాగావండించవచ్చునేమో తెలుసుకోటానికి ప్రయోగాలు చేస్తున్నది. న్యూఢిల్లీలో జరిగిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చి సమావేశములో ప్రొఫెసర్ స్కోల్డు ఈ సంగతిని ప్రస్తావించారు. ఈప్రయోగములో ప్రొఫెసర్ స్కోల్డు డాక్టర్ వి సంతానముతో కలిసి పనిచేస్తున్నారు.

మెసెసి యూనివర్సిటీ - ఇండియా వ్యవసాయ కార్యక్రమము క్రింద ఈ కళాశాలలో పనిచేసిన అమెరికన్ నిపుణులలో ప్రొఫెసర్ స్కోల్డు మూడవవాడు. ఈ కార్యక్రమము క్రింద ఈ యూనివర్సిటీ టి. సి. ఎం. సహకారంతో 1953 నుంచి మైసూరు, మదరాసు, కేరళ వ్యవసాయ కళాశాలలకు ప్రొఫెసర్లను పంపింది.

పాఠకుల వాకపాలు

మెసర్స్ కల్పసూర్య నారాయణ

ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు
ఫోన్ నెం.4412
హైదరాబాదు, నవంబర్ 27
(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్రులు బియ్యం	50-00 60-00
గుజ్జులు	58-00 64-00
నెం. 19 నెంబర్లు	50-00 60-00
దొడ్డు బియ్యం	46-50 48-00
గర్కలు	47-00 49-00
నానకరాలు	52-00 61-00
బంగారు తీగెలు	66-50 68-50
గొట్టెబియ్యం	41-00 44-00
24 నెంబర్లు	68-00 70-00
ఎస్.కె.కె. బియ్యం	67-00 68-50
కొత్తసాంబర్లు	55-00 59-00
పాతసాంబర్లు	67-00 82-00
కుసుమ బియ్యం	60-00 62-00
పచ్చజొన్నలు	26-00 31-00
చట్టి జొన్నలు	33-00 35-00
తెల్ల జొన్నలు	37 00 41-00
పసుపు	123-00 127-00
కందులు పెద్దవి	45-00 47-00
కందులు చిన్నవి	38-00 38-00
మినుములు	58-00 64-50
సెనగలు	45-00 48-50
పెసలు	38-00 44-00
ఉలవలు	31-00 31-50
తెల్లం	28-00 40-00
మిరపకాయలు	80-00 175-00
చింతపండు	75-00 125-00
ఉల్లిగడ్డ	20-00 28-50
యెల్లిగడ్డ	98-00 100-00
తెల్లనువ్వులు	100-00 106-00
ఆముదాలు	62-00 64-00
ధనియాలు	62-00 70-00
కుసుమలు	44-00 48-00
యిలాతిపల్కు పెద్దది	102-00 106-00
యిలాతిపల్కు సం॥ 18	72-00 74-50
బన్సి గోధుమలు	57-00 61-00
శర్బతి గోధుమలు	48-00 54 00
పత్తిగింజలు	34-00 38 00
కందిపప్పు పెద్దది	67-00 69-00
కందిపప్పు చిన్నది,	57-00 59-00
సెనగపప్పు	50-00 61-00
మినుపపప్పు	80-00 82-00
పెసరపప్పు	61-00 62-00
పట్టుమూనె 10 కిలో	17-62 17-75
కల్నిపిండి	23-25 23-50
అనుములు	39-0-0 44-00

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము.

సాంస్కృతిక సంఘ ప్రారంభోత్సవం

మెదక్‌లో, జిల్లా జడ్జిచే

మెదక్, నవం 27

మెదకుజిల్లా సెషన్సు జడ్జి శ్రీ కె. ఎన్. వాఘ్రే యీ నెల 22న యిటీవల యిక్కడ నెలకొల్పబడ్డ సాంస్కృతిక సంఘానికి ప్రారంభోత్సవము చేశారు. స్థానిక న్యాయవాది సంఘ అధ్యక్షులు శ్రీ ఎ.వి.జి కృష్ణమూర్తి ప్రారంభోత్సవ సభకు అధ్యక్షతవహించారు. శ్రీ వాఘ్రే తమ ఉపన్యాసంలో సాంస్కృతిక సంస్థలు దేశంలో విరివిగా నెలకొల్పవలసిన అవసరమున్నదని వాటివల్ల ప్రజలకు విశేష ప్రయోజనాలు సమకూరగల వన్నారు. సాంస్కృతిక సంఘ కార్యదర్శి శ్రీ గుండేరావు వందన సమర్పణ చేశారు.

చండీఘర్‌లో టాగూర్ థియేటర్

చండీఘర్, నవంబర్ 27

రు 8 లక్షలతో యిక్కడ పంజాబ్ ప్రభుత్వముచే నిర్మింపబడిన టాగూర్ థియేటర్‌కు ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాపసింగ్ కైరాన్ నిన్న ప్రారంభోత్సవము చేశారు.

...—

డా॥ గులాం అహ్మదు మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ పదవినుండి మారి 25వ తేదీన డా॥ సి.ఆర్. వాయుకు నుండి ప్రజారోగ్యశాఖ డైరెక్టరు పదవి భాధ్యతా స్వీకరించారు.

జంటనగరాల అభివృద్ధికై మాస్టర్‌ప్లాన్

కార్పొరేషన్ చేస్తున్న కృషి

హైదరాబాద్, నవం 27

హైదరాబాదు సికింద్రాబాదు నగరాల క్రమాభివృద్ధికై ఒక టౌన్ ప్లానింగ్ పథకాన్ని రూపొందించే విషయాన్ని ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్పొరేషన్ పరిశీలిస్తున్నాయి.

అయితే 1958 లో ప్రారంభించిన మాస్టర్‌ప్లాన్ అమలు పూర్తి అ

సెంట్రల్ రైల్వే
నోటీసు

స్థానిక, స్ట్రా బుకింగ్‌లలో దిన్న వస్తువులు, వాగన్ లోడ్స్ మరియు పార్సిల్ ట్రాఫిక్ వస్తువులను బాట్ వార్డ్ అండ్ ఇన్ వార్డు బుకింగ్‌ల కొరకు నిజామాబాద్ స్టేషన్ ద్వారా ఆర్మూర్ పోస్టు ఏజన్సీ 1-12-61 నుండి ప్రారంభించబడుచున్నది.

ఈ పోస్టు ఏజన్సీలో, పేలుడు, ఇతర అపాయకరమైన వస్తువులు, ఆయుధములు మున్నగు వస్తువులు కాక, సినిమాటోగ్రాఫ్ ఫిల్మ్స్, పశువులు, పక్షులు, మోటార్ కార్లు స్కూటర్లు, ముక్కలుగా కాకుండా మరియు విడి వస్తువులు, లేక బరువు వస్తువులు నిర్వహించబడవు.

పూర్తి వివరములు నిజామాబాద్ స్టేషన్ మాస్టర్ నుండి పొందవచ్చును.

1-12-1961
శుక్రవారము నుండి
విడుదల
గగుర్పాటుగల్గించు గొప్పకథావస్తువు
కె. అమర్‌నాథ్స్:
బడా ఆదిమి

తా: షేక్‌ముస్తాఫ్, సదిరాజ్, విజయచౌదరి, సజ్జన్, ముక్కివయంత్.
సంగీతం: చిత్రగుప్త.
ఒకే పర్యాయము;
జమ్‌ఖుద్ - హైదరాబాద్
శుక్ర, శని, ఆది 4 ఆటలు:
12-30, 3-30, 6-30, 9-30.
కమల్ అజంతా
హైదరాబాద్ సికింద్రాబాద్
శుక్ర, శని, ఆది 3 ఆటలు:
3-30, 6-30, 9-30.
డిస్ట్రిబ్యూటర్స్ శ్రీ బాలాజీ పిక్చర్స్.

లేఖాపత్రి

రెండేండ్లుగా వాచ్‌మెన్ లేని ప్రభుత్వ లైబ్రరీ

అయ్యా!

ఆర్మూర్‌నందు లైబ్రరీ తెరిచినందుకు ఇక్కడి ప్రజలకందరికిని ఎంతో లాభంగా ఉంది. ఇందు ఒక లైబ్రేరియన్ పనిచేస్తున్నాడు. ఈ గ్రంథాలయాన్ని ఊడ్చడానికి ఒక వ్యూన్ గూడ ఇంతవరకు మంజూరు కాలేదు గ్రంథాలయాన్ని తెరిచి మూడవ సంవత్సరం జరుగబోతోంది. ఒక ప్రభుత్వ లైబ్రరీ అయిఉండి తెరచి మూడు సంవత్సరములు అయినను అందు ఒక వ్యూన్ లేనందుకు ఎంతో శోచనీయంగా ఉంది. కుర్చీలపై, టేబుళ్ళపై చివరకు పుస్తకాలపైనను ధూళి కన్పించుచుండును. చుట్టుగోడలు సాలెపురుగులకు కేంద్రమై యున్నవి.

మూడుసంవత్సరములనుండి ప్రవంచపు పరిస్థితులెన్నియో మారినవి. ఎందరో మహానుభావులు అస్తమించిరి కాని ఈ గ్రంథాలయమందున్న పుస్తకములు మాత్రం మారలేదు. మూడు సంవత్సరముల నుండి ప్రభుత్వం ఒక కొత్త పుస్తకాన్నయినను మంజూరు చేయలేదు,

గ్రంథాలయానికి సరిపడు గృహం గూడా లేదు. ఫర్నిచర్ గూడ బహు తక్కువ ఉండుట వలన పాఠకులు నిలువబడి చదువుకొనవలసి వస్తున్నది.

ఆర్మూర్‌నందు లైబ్రరీఉన్నందుకు చాలా లాభముంది. దిన,వార,మాస పత్రికలు చదవడానికి వీలవుతుంది. కాని లైబ్రరీనందు తగుసౌకర్యములు లేనందున పాఠకులు నిరుత్సాహపడుచున్నారు ఇట్లు

27-11-61 పాఠకులు

.....

దొడ్డిదారి

అయ్యా!

తెలంగాణాలోని ఉద్యోగాలలో ఉన్న ఆంధ్రీపాంతం వారిని కొందరిని ఆంధ్రా ప్రాంతాలకు బదిలీ చేయటము ద్వారా "తొలగించడం" చేస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

ఈ సందర్భంలో తెలంగాణాలో సరిఅయిన అభ్యర్థులు దొరకడంలేదనే అపవాదు వేస్తున్నారు. ఇది సరికాదు. జిల్లా పరిషత్తులు ఈవిషయంలో చాలా అన్యాయం చేస్తున్నాయి. బాహాటంగా ఆంధ్రీ ప్రాంతీయులను అన్ని ఉద్యోగాలకు నియమించుటున్నారు.

ఈ దొడ్డిదారిని జరిగే అన్యాయమును కూడా తొలగించే ఆజ్ఞలు జారీ చేయాలని ప్రభుత్వంవారిని కోరుతున్నాను.

హైదరాబాద్ 28-11-61 | భవదీయుడు ఎ. శ్రీరాం

కాశ్మీరు సమస్య చర్చవలన ఫలితం శూన్యం

యునైటెడ్ స్టేట్సు తటస్థంగానే వ్యవహరించదలుస్తున్నదట

వాషింగ్టన్, నవం 27

అన్యరాజ్య సమితిలో పాకిస్థాన్ కాశ్మీర్ సమస్యను తిరిగి చర్చకు తెచ్చే పక్షంలో యునైటెడ్ స్టేట్సు పరిస్థితి కొంత ఇరకాటాన పడగలదు. పాకిస్థాన్ వివిధ ఒప్పందాలతో యునైటెడు స్టేట్సుకు కట్టుబడిఉన్న మిత్రదేశమయితే భారతదేశం తటస్థముగా ఉన్న మిత్రదేశం. ఈ రెంటికి సంబంధించిన కాశ్మీర్ సమస్య చర్చకు వచ్చిన యునైటెడుస్టేట్సు ఒక పక్షం వైపు మొగ్గకుండా ఉండాలని ఈ రెంటిలో ఏ దేశాన్ని గూడా నొప్పించకుండా దానితోగల సంబంధాల చెడగొట్టుకోకుండా ఉండాలని ప్రయత్నిస్తున్నది.

నాలుగునెలల క్రితం పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ యునైటెడు స్టేట్సువెళ్ళి కెన్నడీతో సంప్రతించి వచ్చినప్పటినుండి కాశ్మీర్ సమస్యపై యు.ఎస్. వైఖరిలో యెట్టి మార్పు రాలేదు. ఈసమస్య ఉభయ పక్షాలకు సంతృప్తికరంగా ఉండే విధముగా పరిష్కారం కావాలనే ఆదికోరుతున్నది సమితిలో కాశ్మీర్ సమస్యను చర్చకు తేరాదనే ప్రెసిడెంటుకెన్నడీ అయూబు ఖాన్‌కు అప్పుడు హితవుఇచ్చాడు ఈమధ్య కెన్నడీ వెహూలు గూడా సమావేశమైనారు. ఒకరి అభిప్రాయముల ఒకరు బాగా అవగాహన చేసుకున్నారు. వీరి సంప్రతింపుల తర్వాత వెలువడినసంయుక్త ప్రకటనలో కాశ్మీర్ సమస్యప్రస్తావింపబడలేదుకూడా.

పాకిస్థాన్ తనకుకాశ్మీర్ సమస్యపై అమెరికా మద్దతు లభించినా లభించకపోయినా సమితిలో చర్చకు తేదలుస్తున్నది. ఒకవేళ చర్చకు తీసుకోవచ్చినంత మాత్రాన కలిగే ప్రయోజనమేంటో ఇప్పుడే మదింపు వేయడం సాధ్యంకాదు.

రేపాల, కలుకోవ గ్రామాలలో వర్తక సంఘములు

రేపాల నవం 27

ఈనెల 13,14 తేదీలలో నల్లగొండ జిల్లా హుజూర్‌నగర్ తాలూకాలోని రేపాల, కలుకోవ గ్రామాలలో నల్లగొండ జిల్లా వర్తక సంఘ ఉపాధ్యక్షులైన శ్రీ నల్లపాటి వెంకట్రామనర్సయ్య గారి అధ్వర్యమున గ్రామ వర్తకులు సమావేశమై వర్తకసంఘమును ఏర్పాటు చేసుకొని గ్రామకమిటీలను ఎన్నుకొనిరి. ప్రభుత్వమువారుతెచ్చిన సేల్సుటాక్సుసవర్ణ చట్టమునకు అనమ్మతి తెలుపుతూ తీర్మానించిరి.

రేపాల(కార్యవర్గము) అధ్యక్షులు: (1)శ్రీగజ్జివెంకయ్య. (2) కార్యదర్శి: శ్రీకందిబండ చినసత్యం 2 కార్యవర్గ సభ్యులు. (1) శ్రీవెంపటి రామయ్య. (2) గెల్లికృష్ణమూర్తి, (3)శ్రీబండారి నారాయణ.

కలుకోవ (కార్యవర్గము) అధ్యక్షులు: శ్రీచల్లాగోపయ్య, కార్యదర్శి: కందిబండ సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు: (1)శ్రీవానావాగయ్య.(2) శ్రీఓబిశెట్టిసీతారాములు,(3)శ్రీగొగ్గారపు సర్వయ్య, (4) శ్రీ కొంపల్లి సైదయ్య, (5)శ్రీ కొక్కురంగయ్య.

15-11-61 తేదిన మునగాల పరగణా జాలర్ల సహకారసంఘసర్వసభ్య సమావేశము శ్రీ వేట చినపాపయ్య గారి అధ్యక్షతన జరిగినది. క్రిందితీర్మానములు చేయబడినవి; పరగణాపెద్దలన్నీ వెంటనే సంఘం ద్వారా లీజుకు తీసుకొనుట.

ప్రభుత్వము వారిచే నూతనముగా ప్రవేశపెట్టనున్న పంచాయతీ బిల్లులో చెరువులపై సర్వాధికారము పంచాయతీలకిచ్చుట తెలిసి అందుకు విచారమును తెలుపుతూ ఆంధ్రప్రదేశ్‌లో జాలర్ల సహకారసంఘముల ప్రతినిధులను హైదరాబాదులో సమావేశమగుటకున్నూ, జాలర్లయొక్క కష్టనష్టములను, అవసరములను, నూతన పంచాయతీ చట్టములోని విషయములను చర్చించి ప్రభుత్వమువద్దకు రాయబారము వెళ్లుటకుమతీర్మానించిరి.

అయిజలో కవి సన్మానం

అయిజ, నవం 27

జిల్లా పరిషత్తు ఉన్నతపాఠశాలలో విద్యార్థులు తమ ప్రధానోపాధ్యాయులగు శ్రీ కె. సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన యీనెల 11న జరిగినసభలో శ్రీమద్గద్వాల మాజీ ఆస్థానకవులును, గండపెండేరాది బహువిధ బిరుదభూషణభూషితులు, శతావధానులు శ్రీకవిసింహ పోకూరి కాశీపత్యవధానులవారిని వస్త్రాది బహుమతులతో సన్మానించిరి. కవిగారు తమ త్రయస్థి కావ్యాది బహుగ్రంథములనుండి చిత్రకవిత్వము, ఆశుకవిత్వము: గర్భకవిత్వము బంధకవిత్వము వినిపించి శ్రోతలను ఆనందాలో ఓలలాడించిరి. అధ్యక్షులు కవిగారి ప్రతిభావిశేషాలను మిక్కిలి కొనియాడిరి.

హైదరాబాదులో మేజర్ గగారిన్ కార్యక్రమం

హైదరాబాద్, నవం 27

ప్రప్రథమ రష్యన్ రోదసి విశేష మేజర్ యూరీ గగారిన్ డిసెంబర్ 6వ తేదిన ఉదయం 10-30 గం.లకు కలకత్తానుండి హైదరాబాదుకు విమానములో వస్తారు. హైదరాబాదుకు చేరుకోగానే బేగంపేట విమానాశ్రయంలో ఆయన పత్రికా ప్రతినిధులను కలుస్తారు. ఉదయం 11-45 గం.లకు ఉస్మానియా విశ్వవిద్యాలయములో విద్యార్థులనుకలుసుకుంటారు. మధ్యాహ్నం 1-30 గం.లకు గ్రీన్‌లాండ్స్‌లో ముఖ్యమంత్రితోకలిసి భోజనంచేస్తారు. మ॥ 2-45 గం.లకు ప్లయింగ్ క్లబ్‌ను సందర్శించి గెయిడింగ్ ప్రదర్శనలను తిలకిస్తారు. 4-45 గం.లకు ఆయనకు పౌరసన్మానం జరుగుతుంది. తరువాత సాలార్ జంగ్ మ్యూజియమును సందర్శిస్తారు. ఆ రోజు రాత్రి 8-30 గం.లకు రాజభవనములో జరుగువిందులో పాల్గొంటారు. 7వ తేదీ ఉదయము 9-15 గంటలకు బయలుదేరి కొలంబో వెళ్తారు.

దాద్రా, నాగర్ హవేలీల ప్రతినిధి ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, నవం 27

దాద్రా, నాగర్ హవేలీ ప్రతినిధి (శ్రీ) సాంజీ రూప్‌జీ ధోదియా నేడు లోకసభలో ప్రమాణం స్వీకరించారు. పార్లమెంటు గత సమావేశములో దాద్రా, నాగర్ హవేలీలను భారత సమాఖ్యలో లీనంచేస్తూ ఆమోదించిన బిల్లును పురస్కరించుకొని రాష్ట్రపతి యీనెల 14న ధోదియాను లోకసభకు నామినేట్ చేశారు.

.....

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘము భీమదేవరపల్లి సమితిశాఖ

భీమదేవరపల్లి, నవం 27

భీమదేవరపల్లి శాఖ సర్వసభ్య సమావేశము తేది 19-11-61 రోజున పగలు 12 గంటలకు ములుకనూరు ఉన్నత పాఠశాలయందు జరిగినది. వివిధ అంశములపై చర్చలు జరిగినవి. శ్రీ యల్. జె. ఫ్రాన్సిస్‌గారి వర్షవేతన త్రింద నూతన సంవత్సరమునకు కార్యవర్గపు ఎన్నికలు జరిగినవి అధ్యక్షుడుగా శ్రీ ఎ. వి. సచ్చిదానంద్, ఉపాధ్యక్షుడుగా శ్రీ యస్. మత్స్యగిరిస్వామి, కార్యదర్శిగా శ్రీ వి కృష్ణమాచార్య, సహాయ కార్యదర్శిగా శ్రీ యమ్.సత్యయ్య, కోశాధిపతిగా శ్రీ రాజ్‌మహమ్మద్ ఎన్నుకొనబడిరి.

పగలు 2-00 గంటలకు సమితి వి. డి. ఓ. గారిచే నూతనశాఖ ప్రారంభోత్సవము జరిపింపబడినది. ఈ డిసెంబరు నెలలో "నిర్మాణవిద్య"పై ఒక సెమినార్ నడుపవలెనని నిర్ణయించినైనది. కార్యదర్శి కృతజ్ఞతలతో సమావేశము ముగిసినది.

గుడిబండలో పంచాయితీరాజ్ వార్షికోత్సవం

(మా విలేఖరి)

నల్లగొండ, నవంబరు 27

పంచాయితీరాజ్ ద్వితీయవార్షికోత్సవ సందర్భమున హుజూర్ నగర్ తాలూకాలోని పాత, క్రొత్త గుడిబండల గ్రామముల మధ్య ప్రజలక్రమదానముతో సుమారు 2 ఫర్లాంగుల రోడ్డు నిర్మాణము పంచాయితీ అధ్యక్షులు శ్రీ సి. వెంకటరెడ్డి, కోదాడు మండల కాంగ్రెసు అధ్యక్షులయిన శ్రీ వీరరాఘవరెడ్డిల అధ్వర్యమున జరిగినది. సాయంకాలము ఆటలపోటీలలో గెలుపొందినవారికి బహుమానముల ప్రదానముగావించబడినది. తరువాత హరికథా కాలక్షేపముగావించబడినది.

నకిరేకల్లు నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రచారం

నల్లగొండ, నవం 27

నకిరేకల్లు నియోజకవర్గంలో యీ నెల 20, 21, 22, 23 తేదీలలో నకిరేకల్లు, అమనగలు అగా మోతుకూరు, చేంపాడు గ్రామాదులలో కాంగ్రెసు కార్యకర్తల సమావేశం జరిగినది. వందలాది కార్యకర్తలు సమావేశమై నకిరేకల్లు నియోజకవర్గంలో కాంగ్రెసును అధిక మెజారిటీతో గెల్పించెదమని కంకణబద్ధులైరి. శ్రీ కె. రామకృష్ణారెడ్డిగారిని అభ్యర్థిగావుండుటకు వందలాది కార్యకర్తలు బలపరిచిరి.

.....

రైలువాగెన్లు పట్టాలు తప్పి ఆరుగురికి గాయాలు

బొంబాయి, నవం 27

ఆగ్రా సిటి స్టేషన్ సమీపములో 25 వ తేదీరాత్రి గూడ్స్ బేక్ వ్యాన్ నాలుగు వాగెన్‌లు ఒకగూడ్సు రైలింజను పట్టాలు తప్పడంవల్ల ఆర్గురుగాయపడినారు. వీరిలో ఒక రైల్వే పోలీస్ కలడు.

డిసెంబర్ 2 న మంత్రిమండలి సమావేశం

హైదరాబాద్, నవంబర్ 27

ముఖ్యమంత్రిఅధ్యక్షతన డిసెంబర్ 2 వ తేదీన ఆంధ్రప్రదేశ్ మంత్రి మండలి సమావేశం జరుగుతుంది. అందు మూడవ ప్రణాళికలోని రెండవ సంవత్సరం కార్యక్రమం ఇతర ప్రధానాంశాలు పరిశీలనకు వస్తాయి.

రోటరీ ఫౌండేషన్‌కు బిషప్ జాన్ సుబాన్ విరాళం

హైదరాబాద్, నవం 27

రోటరీ ఫౌండేషన్‌కు బిషప్ జాన్ సుబాన్ నూరు డాలర్లు విరాళముగా యిచ్చారు.

పంచాయత్‌రాజ్య పథక విస్తరణ

ఒక్క కేరళ, పశ్చిమబెంగాలులే వెనుకబడ్డటు శ్రీ ఎస్. కె. డే

న్యూఢిల్లీ, నవం 27

గత కొన్నిమాసాలుగా దేశములో పంచాయతీరాజ్య కార్యక్రమ విస్తరణ తగు ప్రగతిని సాధించినట్లు నేడు లోకసభ చర్చ సందర్భముగా కేంద్ర సమాజాభివృద్ధిశాఖామంత్రి శ్రీ ఎస్. కె. డే తెలిపారు.

కేరళ, పశ్చిమ బెంగాల్ లు తప్ప మిగిలిన రాష్ట్రాలన్నింటా పంచాయత్‌రాజ్య పథకానికి అనుగుణమైన చర్యలు తీసుకోబడ్డాయని శ్రీ డే అన్నారు.

పంచాయత్‌రాజ్య ప్రగతిపై చర్చ ఆదివారమునాడే రెండు గంటలపాటు నిర్ణీతమై మరో గంట పొడిగించబడి నేడు తిరిగి మూడు గంటల పాటు కొనసాగింది.

గత సెప్టెంబరులో జరిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయము బి.ఏ, బి. ఎస్‌సి, బి.కామ్ (పాత కోర్సు) బి.ఏ., బి. ఎస్‌సి, బి.కామ్, పార్టు 1, 2- మూడు సంవత్సరాల డిగ్రీకోర్సు, బి.టెక్ 1, 2 పరీక్షా ఫలితాలు, 1961 నవంబరు 29వ తేదీ పత్రికలలో ప్రకటించబడతాయి.

ప్రభుత్వ పరిశ్రమల పార్లమెంటరీక మిటీ

సభ్యత్వ విషయాన్ని సబ్‌కమిటీ పరిశీలించాలని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నిర్ణయం

న్యూఢిల్లీ, నవం 27

ప్రభుత్వ పరిశ్రమల పార్లమెంటరీ కమిటీలో లోకసభా సభ్యులతో రాజ్య సభా సభ్యులకు కూడా స్థానము కల్పించు విషయమై సబ్‌కమిటి పరిశీలించాలని కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యనిర్వాహక వర్గము తీర్మానించింది.

పై కార్యనిర్వాహకవర్గ సమావేశము నేడు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ అధ్యక్షతన ఇచట జరిగింది. 10మందిలోకసభాసభ్యులు, 5గురు రాజ్యసభాసభ్యులుగల ఒక సంయుక్త కమిటీని యేర్పాటు చేయాలని గత వారము లోకసభలో ప్రభుత్వము ప్రవేశపెట్టిన తీర్మానానికి వచ్చిన వ్యతిరేకతవల్ల యీ విషయాన్ని కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యనిర్వాహక వర్గము చర్చించాల్సివచ్చింది.

రాజ్యసభా సభ్యులు ఓటుహక్కు లేకుండా కేవలము అసోసియేటు సభ్యత్వము కలిగియుండేలా ప్రభుత్వము తన తీర్మానాన్ని సవరిస్తుందని న్యాయశాఖా మంత్రి లోకసభలో చెప్పారు.

అయితే నేటి సమావేశములో ఆ విషయమై యెట్టి చర్చయూ జరుగలేదు. కమిటీలో రాజ్యసభాసభ్యుల చేర్పు విషయమై కార్యవర్గములోని లోకసభాసభ్యులు వ్యతిరేకత కనబరచలేదని తెలిసింది.

న్యాయశాఖామంత్రి, పరిశ్రమల మంత్రి రెండు సభలకు చెందిన కొందరు సభ్యులతో కూడిన సబ్‌కమిటి విషయాన్ని సమగ్రముగా పరిశీలించి 1 లేక 2 రోజులలో పార్టీకి నివేదిక అందజేయాలని కోరబడింది. అంతవరకు ప్రభుత్వ తీర్మానాన్ని చర్చకు తేగూడదని ఒక సభ్యుడు సూచించాడు..

ప్రభుత్వము తలపెట్టిన కమిటీ లోకసభ అంచనాల సంఘము కార్యతల నిర్వహిస్తుంది గనుక రాజ్యసభా సభ్యులకందు స్థాన ముండగూడదని గత వారము లోకసభా సభ్యులు వాదించారు. కాని రెండుసభల సభ్యులకు స్థానం కల్పించాలని ఒక సభ్యుడు సూచనచేశాడు.

నేడు లోకసభ ప్రశ్నోత్తరాల సమయములో యీ విషయము చర్చకురాగా న్యాయశాఖా మంత్రి ప్రతిపాదనకు తీవ్ర వ్యతిరేకత కనబరచబడింది.

పరిశ్రమల మంత్రి యీ సందర్భమున మాట్లాడుచూ అంతా సమగ్రముగా పరిశీలించిన తర్వాతే నిర్ణయం జరుగుతుందని చెప్పారు.

...—

బెల్జియంతో సంబంధాల పునరుద్ధరణ

కాంగోపార్లమెంటు అభ్యర్థన

లియోపాల్డువిల్, నవం 27

బెల్జియంతో దౌత్య సంబంధాల్ని తిరిగి పునరుద్ధరించు తీవలసిందిగా కాంగో ప్రభుత్వాన్నికోరుతూ నేడు కాంగో పార్లమెంటు సభ్యులు దాదాపు ఏకగ్రీవంగాఒకతీర్మానాన్ని ఆమోదించారు.

భారత ఆర్థిక ప్రణాళికల పట్ల అమెరికాఆసక్తి

లోకసభలో ఆర్థికమంత్రి వివరణ

న్యూఢిల్లీ, నవం 27

భారతదేశ అవసరాలను గూర్చి అమెరికా ప్రభుత్వము, పారిశ్రామిక వేత్తలు పదేపదే ప్రాయముసుకలిగియుండుటేగాక ఆర్థిక ప్రణాళికల నమలు పరచుటలో సహాయపడుటకు ఆతురత కనబరచుచున్నారని నేడు లోకసభలో తన విదేశీ పర్యటనపై ఒక ప్రకటనచేస్తూ ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ అన్నారు.

భారతదేశం వంటి అభివృద్ధి పథంలోనున్న దేశాలకు స్వల్ప షరతులతో సహాయాన్నందజేయాలని అమెరికా యితర దేశాల సభ్యర్థించిందని ఆయన చెల్లడించారు.

శ్రీ దేశాయ్ తన విదేశీ పర్యటనలో అమెరికా, ఘనా, ఆస్ట్రియా, హంగరీలను దర్శించారు.

అభివృద్ధి పథంలో నున్న దేశాల పారిశ్రామిక ఉత్పత్తులను పారిశ్రామిక దేశాలు అధికంగా కొనాలని భారతదేశం చేసిన ప్రతిపాదన పట్ల అమెరికా ప్రభుత్వం సానుభూతి కలిగియున్నదని, యీ విషయంలో ప్రస్తుతము తెనీవాలో జరుగుచున్న సమావేశం పరిశీలన జరుపుతుందని దేశాయ్ తెలిపారు.

భారతదేశ విదేశీ మారక ద్రవ్య యిబ్బందులపట్ల విచారము వెలిబుచ్చుతూ ఎగుమతులను అధికంచేసి దిగుమతులను తగ్గించాలన్నారు.

పర్యటక బ్యాంకు ఏర్పాటు చేయు మిత్రదేశాల సమావేశం వచ్చేఆదివారి లో జరుగవచ్చును శ్రీ దేశాయ్ అన్నారు.

కామన్ మార్కెట్‌లో బ్రిటన్ ప్రవేశాన్ని గూర్చి బ్రస్సెల్స్‌లో జరిగిన కామన్వెల్త్ ఆర్థిక సలహా సంఘం ఆందోళన వెలిబుచ్చిందని కామన్ మార్కెట్ దేశాల వాణిజ్య విధానాలలోను టారిఫ్‌లలోను మార్పు కావాలని ఆ సమావేశం అభిప్రాయపడిందని ఆయనచెప్పారు.

నగరవార్తలు

బెనిఫిట్ షో

రాష్ట్ర మాజీశైదీల సహాయ సంస్థ సహాయార్థం నిన్న ఉదయం యిక్కడ కమల్ టాకీసులో నేషనల్ ఆర్ట్సు ప్రొడక్షన్సువారి 'జయసింహ' తెలుగు చలనచిత్రం ప్రదర్శించబడింది.

ఈచిత్రంతిలకించవచ్చిన అతిథులకు సంస్థకార్యదర్శి శ్రీఎం.ఎ. రహిమాన్, అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక సమితి కార్యదర్శి జాక్టరు మోటూరు సత్యనారాయణ స్వాగతం చెప్పారు.

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు

అధ్యక్షుడు శ్రీ ఎం. సత్యంరాజు హైదరాబాద్‌నుండి రోడ్ నం 1, బంజారాహిల్స్, హైదరాబాదు 4 చిరునామాకు (ఫోన్ నం. 34764) మారారు.

లాసా - కాట్మండు రోడ్డు భారత దేశానికి నష్టకరం

రాజ్యసభలో ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, నవం 27

లాసా మరియు కాట్మండుల మధ్య రోడ్డు నిర్మాణానికి చైనా - నేపాల్ ప్రభుత్వాలు చేసుకున్న ఒప్పందంవల్ల భారతీయ ప్రయోజనాలకునష్టకారిగా ఉన్నదని ప్రధాని నెహ్రూ నేడు సూచించారు.

రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయములో నేపాల్ - చైనా ఒప్పందంపై వేయబడిన ప్రశ్నలవల్ల తనసమాచారం వెల్లడి అయినది.

టిబెట్ రాజధాని లాసా మరియు నేపాల్ రాజధాని కాట్మండును రోడ్డుతో కలుపడానికి చైనా-నేపాల్ చేసుకున్న ఒప్పందంవల్ల మనదేశభద్రతకు ప్రయోజనాలకు నష్టం లేదని మీరు భావిస్తున్నారా? అని జస్వంత్ సింగ్ ప్రశ్నించాడు.

ప్రధానిసమాధానం:- భారతప్రయోజనాలకు నష్టకారియనే భావిస్తున్నాను. భారత ప్రభుత్వం ఈ ఒప్పందముపట్ల సంతృప్తిని కలిగిలేదు.

తొలుత నవాబ్‌సింగ్ చౌహాన్ ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీమతి లక్ష్మీమీనన్ ఈ ఒప్పందాన్ని గూర్చి నేపాల్-భారత ప్రభుత్వాన్ని సంప్రదించలేదన్నారు.

లాసా- కాట్మండుల మధ్య రోడ్డు నిర్మాణం కొత్త ప్రతిపాదన ఏమీ కాదని చాలా పురాతనమైనదేనని ఇప్పుడే ఈ ప్రశ్నవల్ల కలిగే ప్రభావాల గూర్చి ఆలోచించడం సరికాదని వివరించారు.

పటేల్, మోతీలాల్ విగ్రహాలు

ఢిల్లీలో నెలకొల్పుటకు ప్రభుత్వ ఆమోదం

న్యూఢిల్లీ, నవంబరు 27

కీ. శే. సర్దార్ వల్లభ్‌భాయిపటేల్ విగ్రహాన్ని పార్లమెంట్ వీధి అశోకా రోడ్డు (ఢిల్లీ) కలియుచోట నెలకొల్పుటకు భారతప్రభుత్వం అంగీకరించింది.

సర్దార్ పటేల్ స్మారక కమిటి (బొంబాయి) యీ ప్రతిపాదనను చేసింది. విగ్రహాన్ని నెలకొల్పుటకు పని జారంభించాల్సిందిగా కమిటీకి తెలియచేయబడింది.

శ్రీ లాలబహదూర్ శాస్త్రికి నేడు లోకసభలో దేశీయాంగమంత్రిపైవిషయాన్ని తెలియజేస్తూ పార్లమెంటు భవనము ఆవరణలో పండిత్ మోతీలాల్ నెహ్రూ విగ్రహాన్ని నెలకొల్పుటకుకూడ ప్రభుత్వ మంగీకరించిదని చెల్లడించారు.

పంతులమ్మ కేసు ముద్దాయిఅపీలు

శ్రీవేణుగోపాల్‌కు బెయిలునిస్తూ ప్రిన్సిపల్ సెషన్స్‌జడ్జి ఉత్తర్వు

సికింద్రాబాద్, నవం 27

పంతులమ్మ పంకజంకేసులో నేరస్తుడుగా భావింపబడి 6 వ నగర మేజిస్ట్రేట్ శ్రీమతి మంగళాంబ విధించిన ఏడాది కఠినశిక్షపై ముద్దాయి శ్రీ వేణుగోపాల్ పెట్టుకున్న దరఖాస్తును సికింద్రాబాదులోని హైద్రాబాద్ ప్రిన్సిపల్ సెషన్స్‌జడ్జి శ్రీ ఓబుల్ రెడ్డి నేడు అంగీకరించారు.

నగర మేజిస్ట్రేట్ విధించిన శిక్ష అమలుకాకుండానిలిపివేసి శ్రీ వేణుగోపాల్‌కు బెయిలు ఇవ్వబడింది.

పెళ్ళిచేసుకుంటానని చెప్పి చేసుకోకపోవడం వంచనక్రిందికిరాదని అది కేవలం వాగ్దానభంగమని; పంకజంతనకూ వేణుగోపాలుకు అనంతపూర్ మున్నగు ప్రదేశాల్లో ఏర్పడిన సాన్నిహిత్యం ఆధారంగా తీర్పుఇవ్వబడినందున అసలు ఆప్రదేశాల్లో జరిగిన వ్యవహారాలను గురించినఅధికారం నగరమేజిస్ట్రేట్‌కు లేదనీ,పంకజం పడినకష్టాలాధారంగా తీర్పు ఇవ్వబడిందేగాని సాక్ష్యాధారాలులేవనీ అపీలులో పేర్కొనబడింది. (ఎ. ఎస్. ఎస్.)

...—

సైన్‌యార్ జంగ్ స్మారకనిధి విరాళాలకై విజ్ఞప్తి

హైదరాబాద్, నవం 27

ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాలలో టౌన్ ప్లానింగ్, గృహనిర్మాణ శాస్త్రాల నభ్యసించువిద్యార్థులకు ఉపకార వేతనాలిచ్చేందుకై "సైన్‌యార్ జంగ్ స్మారకనిధి" నొకదానిని యేర్పాటుచేయుటకు సంకల్పించినైనది. ఈపథకానికి కారకులైన శ్రీ దల్ బహార్ హుసేన్ (ప్రణాళికానంఘ సభ్యులు) నిధికి తూరివిరాళాలివ్వాలని ఒక విజ్ఞప్తిచేశారు. ప్రముఖ ఇంజనీర్ శ్రీ వెంకటకృష్ణయ్యర్ యీ విషయమై యేర్పాటుచేయబడిన సబ్‌కమిటికి పోషకులుగా నున్నారు.

చక్కెర ఉత్పత్తిలో 10 శాతం కోత

లోకసభలో బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, నవంబరు 27

ఈ యేడాది నుండి చక్కెర ఉత్పత్తిపట్ల అమలు పరచదలిచిన 10 శాతం కోతవల్ల మొత్తం దేశంమీద చక్కెర ఉత్పత్తిలో 4 శాతం మాత్రమే తగ్గుదల ఉంటుందని నేడు కేంద్రాహార మంత్రి శ్రీ పాటిల్ లోకసభలో తెలిపారు.

గత రెండేళ్ళుగా చక్కెరఅధికఉత్పత్తి వల్ల ఏర్పడిన పరిస్థితిని సద్దుబాటుచేయడానికి ప్రభుత్వానికి అధికార మిచ్చే బిల్లుఒకటి నేడాయన లోకసభలో ప్రతిపాదించారు.

ఈ బిల్లుద్వారా ప్రతిపాదింపబడగల 10 శాతం ఉత్పత్తి కోత అన్ని చక్కెరఫ్యాక్టరీలకూ వర్తించదనీ అదీకాక దేశములో చక్కెర వాడకము ఎక్కువైతే యీ కోతను సవరించేందుకు ఆలోచిస్తామనీ కూడా శ్రీ పాటిల్ అన్నారు. చెరకుధర తగ్గించబడదనికూడా శ్రీ పాటిల్ పునరుద్ఘాటించారు.

600 అసెంబ్లీ, 100 పార్లమెంటు స్థానాలకు స్వతంత్రపార్టీ పోటీ

ఆగ్రా, నవంబర్ 27

దేశంలోని కనీసం 12 రాష్ట్రాల్లో చైనా స్వతంత్రపార్టీ 600 అసెంబ్లీ స్థానాలకు, 100 పార్లమెంటు స్థానాలకూ పోటీ చేయగలదని శ్రీమాన్‌సింగ్ రాజగోపాలాచారి నేడు విలేఖరులగోష్ఠిలో తెలిపారు. కేరళ, పశ్చిమ బెంగాల్‌లలో తమ పార్టీ యింకా స్థాపింపబడలేదన్నారు.

స్వతంత్రపార్టీలో చేరినవారెవరూ కూడా స్వతంత్రపార్టీ అభ్యర్థి లేని స్థానాల్లోనైనా సరే కాంగ్రెసుకుగాని, కమ్యూనిస్టు పార్టీకిగాని ఓటుచేయరని రాజాజీ ప్రస్తావించారు.

ఈసారి యు. పి. కాంగ్రెస్ అంత తేలికగా గెలువ జాలదని కూడా రాజాజీ పేర్కొన్నారు.

చైనా గస్తీ కేంద్రాల్ని నాశనంచేస్తే ఏం?

ఎందుకు వాటిని ఉండనివ్వాలని శ్రీ అశోకమెహతా ప్రశ్న

మద్రాసు, నవం 27

భారత భూభాగంలో గస్తీ కేంద్రాల్ని నిర్మించడానికి చైనాను యెందుకు అనుమతిస్తున్నారో ఆ కేంద్రాల్ని నాశనం చేయకుండా ఎవరు నిరోధిస్తున్నారో ఏమీ అర్థం కాకుండా ఉందని పి.ఎస్.పి. అధ్యక్షుడు శ్రీ అశోకమెహతా ఇక్కడ విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

చైనావారు దురాక్రమణ జరుపుతూ ఒక్కొక్క అడుగు ముందుకు వస్తున్నకొద్దీ మనం వెనుకకు నడుస్తున్నట్లున్నామని ఆయన పేర్కొన్నారు. చైనా గస్తీ కేంద్రాల్ని మనం నాశనం చేసినంత మాత్రాన చైనాతో ప్రత్యక్షముగా యుద్ధం సంభవిస్తుందని నాకు భావించడంలేదనికూడా శ్రీ మెహతా అన్నారు.

చైనా స్టాలిన్‌కన్న అధికమైన స్థాయిలో సామ్రాజ్